Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 110 పేజీలు 8 వెల : 5 గురువారం 16 అక్టోబర్ 2025








# ప్రధాని పర్యటన విజయవంతం చేయాలి..

అమరావతి: ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ నేతలకు ఏపీ సీఎం చంద్రబాబు సూచించారు. ఈ పర్యటనపై ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. "డబుల్ ఇంజిన్ సర్కార్ విధానాలతో రాష్ట్రానికి అనేక ప్రయోజనాలున్నాయి. ప్రధాని శ్రీశైలం, కర్నూలు పర్యటనలను విజయవంతం చేద్దాం. కేంద్రం సహకారంతో రాష్ట్రానికి పెద్దఎత్తున లాభం చేకూరుతోంది. గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటుకు మంగళవారం ఒప్పందం చేసుకున్నాం. ఈ హబ్ రావడంలో ప్రధాని, కేంద్ర మంత్రుల చొరవ ఉంది. గూగుల్ రావడానికి మంత్రి నారా లోకేశ్ ప్రధాన పాత్ర పోషించారు. అధికారంలోకి రాగానే గూగుల్ ప్రతినిధులను సంప్రదించారు. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు ఆ సంస్థ ముందుకొచ్చింది. దేశంలోనే ఇది అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి. గత పాలకులు చేసిన విధ్వంసంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. వారి తప్పులను సరిచేయడానికే చాలా సమయం పట్టింది. యోగాంధ్ర, అమరావతి రీస్టార్ట్ కార్యక్రమాలను విజయవంతం చేశాం. ఇప్పుడు ప్రధాని మోదీ పాల్గొనే 'సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్' విజయవంతం చేద్దాం. రాయలసీమకు పెద్దఎత్తున పరిశ్రమలు తీసుకొస్తున్నాం. గత పాలకులు సీమలోని సాగునీటి ప్రాజెక్టులను పట్టించుకోలేదు. తిరుపతి, శ్రీశైలం, గండికోటను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నాం.

## అమరావతిలో 58 అడుగుల పొట్టిశ్రీరాములు విగ్రహం

**నమూనాలు పరిశీలించిన సిఎం చంద్రబాబు**



అమరావతి: బుధవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం నమూనాలను సీఎం చంద్రబాబు పరిశీలించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి త్యాగానికి ప్రతీకగా నామకరణం చేశారు. రాజధాని ప్రాంతంలోని శాఖమూరులో కేటాయించిన 6.8 ఎకరాల్లో అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్, పొట్టిశ్రీరాములు స్మృతి వనాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. ఈ స్మృతి వనానికి గత నెల 3వ తేదీన మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. వచ్చే ఏడాది మార్చి 16న పొట్టి శ్రీరాములు 125వ జయంతి జరగబోతోంది. ఆ రోజు నాటికి ఈ స్మృతివనంలో పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో విగ్రహ డిజైన్లను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. ÷రిట్టి శ్రీరాములు విగ్రహానికి స్టాచ్యూ ఆఫ్ సాక్రి÷ల్గ÷స్ గా నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ దూండి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## బుల్‌డోజర్‌ను అభివృద్ధికి వినియోగిస్తాం

**మంగళగిరిలో హిటాచి షోరూమ్ ప్రారంభించిన లోకేశ్**



అమరావతి: మంగళగిరిలో టాటా గ్రూప్‌కు చెందిన హిటాచి షోరూంను మంత్రి నారా లోకేష్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం బుల్డోజర్లను విధ్వంసానికి వినియోగిస్తే... ప్రజా ప్రభుత్వం అభివృద్ధికి వాడుతోందన్నారు. బుల్డోజర్లతో విధ్వంసమే కాదు మంచి పనులు కూడా చేయవచ్చని చూపించే ప్రభుత్వం ఇది అని వెల్లడించారు. ప్రభుత్వంలో మంగళగిరి నియోజకవర్గం పని అంటే కాదనే వారు లేరన్నారు మంత్రి. ప్రజలు తనకిచ్చిన మెజారిటీతోనే ఎక్కడా లేని అభివృద్ధి పనులు మంగళగిరిలో జరుగుతున్నాయని తెలిపారు. మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యువెల్లరీ పార్క్ అభివృద్ధిపై దృష్టి సారించామని చెప్పారు. టాటా హిటాచీతో పాటు ఇతర అనుబంధ సంస్థలను లక్ష్మీ గ్రూప్ మంగళగిరిలో ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ కోరారు. రాష్ట్రానికి ఎప్పుడూ లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో పెట్టుబడులు వస్తున్నాయని తెలుగుదేశం సీనియర్ నేత కంభంపాటి రామ్మోహన్ రావు అన్నారు. యువతను ఆదుకునే దిశగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలిపారు. ఎన్టీఆర్ ఇచ్చిన ప్రోత్సాహంతోనే లక్ష్మీ గ్రూప్ విస్తరించి 6 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిందని వెల్లడించారు. టాటాతో పాటు హుండాయ్ షో రూమ్‌లను లక్ష్మీ గ్రూప్ నిర్వహిస్తోందని కంభంపాటి రామ్మోహన్ పేర్కొన్నారు.

## ప్రధాని పర్యటన కొత్త అవకాశాలకు ద్వారం



కర్నూలు: ప్రధాని పర్యటన రాష్ట్ర అభివృద్ధికి కొత్త అవకాశాల ద్వారమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ప్రజల్లో ఉత్సాహం నింపి సభను చారిత్రాత్మకంగా మార్చాలని పిలుపునిచ్చారు. ప్రధాని పర్యటన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నూతన దిశా నిర్దేశం అవుతుందని మంత్రిపేర్కొన్నారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లపై మంత్రి అచ్చెన్నాయుడు బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సహచర మంత్రులు వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, గుమ్మడి సంధ్యారాణి , కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష జరిపారు. వేదిక, భద్రత, పార్కింగ్, నీటి సదుపాయాలపై చర్చించారు. సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై చర్చించారు. ప్రతి శాఖ అధికారులు, కూటమి నేతలు సమన్వయంతో పనిచేయాలని సూచనలు చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సక్రమ ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సభ విజయవంతం కోసం క్షేత్రస్థాయిలో సమర్థ ప్రణాళికలు అమలు చేయాలని తెలిపారు. ప్రధాని మోదీ నేడు ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో కర్నూలు ఎయిర్ పోర్టుకు రానున్నారు. అక్కడ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో సుండిపెంట వెళ్లనున్నారు ప్రధాని. రోడ్డు మార్గంలో శ్రీశైలం భ్రమరాంబ గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు. ఉదయం 11.15 గంటలకు శ్రీశైలం ఆలయంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను మోదీ దర్శించుకుంటారు. మధ్యాహ్నం 12.10 శివాజీ మహారాజ్ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం సుండిపెంటకు చేరుకొని అక్కడ నుంచి హెలికాప్టర్ లో నేరుగా నన్నూరు రాగ మయూరి గ్రీన్ హిల్స్ హెలీప్యాడ్ కు వస్తారు. మధ్యాహ్నం 2.30 గంటలకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ప్రధాని పాల్గొంటారు. మధ్యాహ్నం మూడు గంటలకు ప్రధాన మంత్రి బహిరంగ సభ జరగనుంది. సాయంత్రం 4:05 గంటలకు కార్యక్రమం ముగించుకుని కర్నూలు ఎయిర్ పోర్ట్‌కు చేరుకుని అక్కడ నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళతారు.

## మావోయిస్టులకు వరుస దెబ్బలు



నాగపూర్/హైదరాబాద్: ఏరివేత తప్పదు..లొంగిపోతే బతికిపోతారని కేంద్ర హోంమంత్రి హెచ్చిరికల నేపథ్యంలో మావోయిస్టులు భారీగా లొంపోతున్నారు. లొంగిపోయిన వారు బతికిపోతే..లొంగని వారు తూటలకు బలవుతున్నారు. వచ్చే మార్చిలోగా మావోలను అంతం చేస్తామని, ఆపరేషన్ కగార్ చేపట్టి వందలాది మందిని మట్టుపెట్టారు. ఈ క్రమంలో కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ అభయ్ అధికారికంగా పోలీసులకు లొంగిపోయిన సంగతి తెలిసిందే. మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ సమక్షంలో ఆయన ఆయుధాలు అప్పగించారు. ఇదిలావుంటే మావోయిస్టు పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. మల్లోజుల బాటలో కీలక నేతలు నడిచేందుకు సిద్ధమయ్యారు. మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న పోలీసుల ఎదుట లొంగిపోయేందుకు రెడీ అయ్యారు. గురువారం ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ ముందు ఆశన్న లొంగిపోనున్నారని సమాచారం. ఆయనతో పాటు మరో 70 మంది మావోయిస్టులు కూడా సీఎం ముందు జనజీవన స్రవంతిలో కలవనున్నారు. బుధవారం ఛత్తీస్‌గఢ్ లోని సుక్మా జిల్లాలో 27 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు ప్రకటించారు. వీరిపై రూ.50లక్షల రివార్డు ఉంది. సీపీఐ (మావోయిస్టు) కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ అభయ్ అధికారికంగా పోలీసులకు లొంగిపోయిన సంగతి తెలిసిందే. మహారాష్ట్రలో ఈ మేరకు మల్లోజులను పోలీసులు మీడియా ముందుకు తీసుకొచ్చారు. మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ సమక్షంలో ఆయన ఆయుధాలు అప్పగించారు.

# ప్రధాని మోదీ సభను విజయవంతం చేద్దాం : బిజెపి ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు పార్లపల్లి వెంకటేశ్వర్లు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత**



ఎమ్మిగనూరు అక్టోబర్ 15 బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు అనగా 16వ తేదీన కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పర్యటించనున్న నేపథ్యంలో, ఈ పర్యటనను విజయవంతం చేయాలని బిజెపి ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు పార్లపల్లి వెంకటేశ్వర్లు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి మోదీ రాష్ట్రంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు.
మొట్టమొదటిసారిగా శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోనున్నారు.అనంతరం, కర్నూలులో జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొని, అభివృద్ధి, ఆర్థిక స్థిరత్వం, ప్రజా సంక్షేమంపై రాష్ట్ర ప్రజలకు సందేశం ఇవ్వనున్నారు.
GST సరళీకరణ ద్వారా ధరలు తగ్గడం ప్రజలకు ఉపశమనం కలిగించిందని ఆయన కొనియాడారు. లిఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి భారీగా జన సమీకరణ చేయవలెను. ఈ సభ లో దాదాపు 3,00,000 లక్షల ప్రజలకు ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి దాదాపుగా 5000 బస్సులు, ప్రైవేట్ వాహనాలు, అక్కడ వ్యవస్థ మొత్తం కూడా అధికారుల పర్యవేక్షణలో జరగబోతుంది. కావున లిబిజెపి,టీడీపీ,జనసేన కూటమి నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి రేపు అనగా 16/10/2025 గురువారం రోజున కర్నూల్ లో జరగబోవు కార్యక్రమంలో పాల్గొంటున్నారు.
కోరారు.ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు పార్లపల్లి వెంకటేశ్వర్లు.

# 23న శ్రీ కోదండరామ పిరమిడ్ ధ్యాన మందిరం ప్రారంభోత్సవం

**హాజరుకానున్న 110 సంవత్సరాల హిమాలయ యోగి శ్రీశ్రీశ్రీ స్వామి సదానందగిరి మహారాజ్.**

**ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే కేఈ శాంబాబు.**

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల ఉప్పర్లపల్లె గ్రామ సరిహద్దులలో వెలసిన బోడకొండ శ్రీ తిమ్మప్ప స్వామి,శ్రీ పకీరప్ప స్వామి పుణ్యక్షేత్రం నందు 50 లక్షల పైగా నిధులతో దాత శింగంశెట్టి గురునాథ్ నూతనంగా నిర్మించిన శ్రీ కోదండరామ పిరమిడ్ ధ్యాన మందిరాన్ని ఈనెల 23వ తేదీ,గురువారం రోజున ప్రారంభిస్తున్నట్లు శింగంశెట్టి గురునాథ్, అప్పా ప్రభాకర్,ఉప్పర్లపల్లె సొసైటీ అధ్యక్షులు అప్పా వేణుగోపాల్ లు తెలియజేశారు.బుధవారం రోజున వారు మాట్లాడుతూ 110 సంవత్సరాల వయసు గల హిమాలయ యోగి శ్రీశ్రీశ్రీ స్వామి సదానందగిరి మహారాజ్ స్వర్ణ హస్తములతో శ్రీ కోదండ రామ పిరమిడ్ ధ్యాన మందిరాన్ని ప్రారంభిస్తున్నట్లు వారు తెలియజేశారు.ఈ పిరమిడ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శాంబాబు హాజరవుతారని వారు తెలియజేశారు. పిరమిడ్ నందు చేసే ధ్యానం వలన ఎన్నో లాభాలు ఉన్నాయని వారు తెలియజేశారు.ప్రతి ఒక్కరూ ధ్యానం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవచ్చని వారు తెలియజేశారు. ధ్యానాన్ని అలవర్చుకోవడం ద్వారా మనుషులలో
కలిగే ఆందోళన,భయం,
విసుగు,దుఃఖము,నిరాశ మరియు మూఢనమ్మకాలు వంటివి తొలగిపోతాయని వారు తెలియజేశారు. బోడబండ పుణ్యక్షేత్రం నందు 23వ తేదీన జరిగే శ్రీ కోదండ రామ పిరమిడ్ ధ్యాన మందిర ప్రారంభోత్సవానికి ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారు తెలియజేశారు.పిరమిడ్ ప్రారంభోత్సవం రోజున కార్యక్రమానికి విచ్చేసిన భక్తులు, నాయకులు మరియు ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు దాత శింగంశెట్టి గురునాథ్, అప్పా ప్రభాకర్,ఉప్పర్లపల్లె సొసైటీ అధ్యక్షులు అప్పా వేణుగోపాల్ లు తెలియజేశారు.

# కర్నూలు మోదీ సభను విజయవంతం చేయాలి: గురురాజు దేశాయ్...

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు అక్టోబర్ 15. బుధవారం నియొజకవర్గం నుండి దాదాపుగా 5 వేల మంది బిజెపి కార్యకర్తలను తరలింపు.కర్నూలులో అక్టోబర్ 16వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని నందవరం బీజేపీ నాయకులు గురురాజు దేశాయ్ ప్రజలకు పిలుపునిచ్చారు.బుధవారం నందవరం బీజేపీ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జీఎస్టీ సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థకు బలాన్నిచ్చాయని, ఇవి మోదీ ఆలోచనలకు ప్రతిబింబమని కొనియాడారు. ప్రజలపై ఆర్థిక భారాన్ని తగ్గించే దిశగా ప్రభుత్వం జీఎస్టీ సవరణలు తీసుకొచ్చిందని గుర్తు చేశారు.
రాష్ట్ర అభివృద్ధి దిశగా కేంద్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. మోదీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని పేర్కొన్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నందవరం మండలం నుంచి సుమారు 5 వేల మంది కార్యకర్తలు, ప్రజలు ఈ సభకు తరలివెళ్తున్నట్లు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ సభకు పెద్ద ఎత్తున హాజరై ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని గురురాజు దేశాయ్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామన్న గౌడు, బిజెపి వాల్మికి నాయకులు తోట పాండు, బిజెపి నాయకులు కె శివ, డానియల్, మైనారిటి నాయకులు సుభాన్, కాసిం, గని, నాగలదిన్నె బిజెపి నాయకులు దస్తగిరి, SC కాలనీ స్కూలు చైర్మన్ పి శివ, నందవరం బిజెపి నాయకులు టీవి మెకానిక్ శ్రీనివాసులు, సోషల్ మీడియ దండు వీరేష్, సిద్దార్థ్ పాల్గోన్నారు.

# కర్నూలు సభకు ఎమ్మిగనూరు నుంచి 25 వేల మంది మహిళలు హాజరు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**




. ఎమ్మిగనూరు అక్టోబర్ 15 బుధవారం కర్నూల్ సభకు ఎమ్మిగనూరు నుండి 25 వేల మందిమహిళల మద్దతు కీలకం
సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాయలసీమ అభివృద్ధి %-% టిడిపి కోశాధికారి విజయలక్ష్మిలియాంకర్: కర్నూలులో రేపు జరగనున్న జి.ఎస్.టి. (%+ూ%) సభకు ఎమ్మిగనూరు నుంచి భారీగా జన సమీకరణ జరుగుతున్నట్లు తెలుగుదేశం పార్టీ పట్టణ కోశాధికారి శ్రీమతి విజయలక్ష్మి ప్రకటించారు. ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి నేతృత్వంలో సుమారు 25,000 మంది ఈ సభకు హాజరవుతున్నారని తెలిపారు.
ఈ 25 వేల మందిలో ముఖ్యంగా మహిళలే ఎక్కువగా ఉన్నారని శ్రీమతి విజయలక్ష్మి తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు తమకు మేలు చేస్తున్నందున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమ మద్దతును తెలపడానికి మహిళలు తరలివస్తున్నారని ఆమె పేర్కొన్నారు..ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమను అభివృద్ధి చేయాలనే సంకల్పంతోనే ఈ ప్రాంతంలోసభను ఏర్పాటు చేశారని ఆమె అన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అలాగే, కర్నూలు జిల్లాకు హైకోర్టు బెంచ్ కూడా రాబోతుందని వెల్లడించారు.పథకాలు, అభివృద్ధి, పరిశ్రమలు, పెట్టుబడులతో రాష్ట్ర పాలన సూపర్ హిట్గా నడుస్తోందని విజయలక్ష్మి అన్నారు. రాబోయే 40 ఏళ్ల వరకు తెలుగుదేశం పార్టీనే అధికారంలో ఉంటుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

# ప్రధానమంత్రి పర్యటన ను విజయవంతం చేద్దాం: ఎంపీడీఓ రాణెమ్మ

**సి.బెలగల్ ఉత్తేజిత న్యూస్ అక్టోబర్ 15**



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని సి.బెళగల్ ఎంపీడీఓ రాణెమ్మ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నందు ఎంపీడీఓ రాణెమ్మ ఉపాధి హామీ సిబ్బంది, వెలుగు సిబ్బంది, స్థానిక తెలుగుదేశం నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ ఎన్డీఏ తీసుకొచ్చిన జీఎస్టీ 2. ఓ సంస్కరణలు ప్రయోజనాలపై ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ పర్యటనను నిర్వహిస్తోందని ఆమె తెలిపారు. మోడీ పర్యటన సందర్భంగా సి.బెలగల్ మండలానికి154 బస్సులు కేటాయించారని, ప్రతి బస్సులో ఒక ప్రజా ప్రతినిధి, విఓఏ, ఒక సచివాలయ ఉద్యోగి ఉంటారని, వీరితోపాటు ఒక ఏఎన్ఎం, ఆశా కార్యకర్తవారు బస్సులోని ప్రజల సౌకర్యాలు తీరుస్తారని తెలిపారు. ఈ సమావేశానికి ఉపాధి హామీ శ్రామికులు, గ్రామీక సంఘాల మహిళలు, పొదుపు లక్ష్మి గ్రూపుల సభ్యులు, రైతులు పాల్గొని ప్రధాని సభను విజయవంతం చేయాలని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ రామన్న, ఏపీఎమ్ రమేష్, తెలుగుదేశం నాయకులు అమర్నాథ్, సింగిల్ విండో అధ్యక్షులు చిన్న తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.



# మద్యం విక్రయంపై కట్టుదిట్టం.. ఎక్సైజ్ ఎస్సై జఫ్రూల్లా..

**జిల్లా..నంద్యాల మద్యం అమ్మకాల్లో కట్టుదిట్టం QR కోడ్ తప్పనిసరి.. బెల్టు షాపులకు హెచ్చరిక**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి 15**

నంద్యాల ప్రొహిబిషన్ , ఎక్సైజ్ ఎస్. రవి కుమార్ ఆదేశాల మేరకు, నందికొట్కూరు స్టేషన్ పరిధిలోని బ్రాంది షాప్ యజమానులతో గురువారం ఎస్సై జఫ్రూల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసీసాలు విక్రయం సమయంలో ప్రతీ మద్యం సీసాపై,తప్పనిసరిగా QR కోడ్ స్కాన్ చేసి అమ్మకాలు జరపాలని సూచించారు. అలాగే బెల్ట్ షాపులు నిర్వహించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రపంచ చేతుల దినోత్సవం



**"నేనే మార్పు"తో పరిశుభ్రత సంకల్పం**
**చేతుల శుభ్రతే ఆరోగ్య రక్షణ నేనే మార్పు నినాదంతో అవగాహన..**

**నందికొట్కూర్ ఉత్తేజిత ప్రతినిధి... అక్టోబర్15**

నందికొట్కూరు పట్టణంలోని బీసీ హాస్టల్లో బుధవారం ప్రపంచ చేతులు కడుక్కునే దినోత్సవం సందర్భంగా డేటాల్ బానేగా స్వస్త్ ఇండియా, స్కూల్ హైజీన్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ బేబీ పాల్గొని, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేతుల శుభ్రత వ్యాధుల, నివారణకు ఎంత ముఖ్యమో విద్యార్థులకు వివరించారు. ఏడు దశల చేతులు కడుక్కునే పద్ధతిని ప్రదర్శించారు.ఈ సందర్భంగా అందరూ "నేనే మార్పు" నినాదంతో పరిశుభ్ర సమాజ నిర్మాణానికి అంకితమయ్యారు. హాస్టల్ వార్డెన్ మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో టిడిపిలోకి చేరిక



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు అక్టోబర్ 15:**

కొత్తపల్లి మండలం నందికుంట గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, మహేశ్వర రెడ్డి, చిన్న శంకర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి లు వైసీపీ పార్టీని వీడి గ్రామ టిడిపి నాయకులు జఫ్రూల్లా ఆధ్వర్యంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య , నందికొట్కూరు టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి ల సమక్షంలో టిడిపిలో చేరిక.ముందుగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య పూలమాలతో సన్మానించి టిడిపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు.

# హ్యామ్ రోడ్ల నిర్మాణంపై నేటి కేబినేట్‌లో నిర్ణయం

హైదరాబాద్: హ్యామ్ రోడ్లు, టిమ్స్ హాస్పిటల్స్ వంటి పలు ప్రాజెక్టులపై చర్చించామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు, గత ప్రభుత్వం రోడ్ల నిర్మాణంలో తీవ్ర నిర్లక్ష్యం చూపిన కారణంగా, ప్రభుత్వం హ్యామ్ విధానంలో పెద్ద ఎత్తున రాష్ట్ర రోడ్లు నిర్మించాలనే నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.రోడ్లు, భవనాలు శాఖపై సమీక్ష నిర్వహించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నేటి కేబినెట్‌లో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఎర్రమంజిల్ ప్రధాన కార్యాలయంలోని సమావేశంలో మంత్రి సమీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ల నిర్మాణంపై సీరియస్‌గా ఉన్నారని, రాష్ట్రంలో నాణ్యమైన రోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలని దృష్టి సారిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా,విభజన హామీలు అమలు చేయాలని, సిపిఐ సిపిఎం సిపిఎంఎల్ సి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు అక్టోబర్ 15 బుధవారం రాయలసీమ వెనుకబడినలి రాయలసీమ జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజ్ కేటాయించని, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను విరమించని MODE GO BACK అంటూ ఈరోజు ఉదయం 11 గంటలకు వామపక్ష పార్టీల CPI ,CPM,CPI (ML న్యూ డెమోక్రసీ) ఆధ్వర్యంలో సోమప్ప సర్కిల్ నందు నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. ఏం నిరసన కార్యక్రమాన్ని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు కవర్ చేయగలరని కోరుతున్నాం. అభినందనలతో G.RANGANNA CPI TOWN SECRETARY9966243525

# కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ

**మన దేశ ప్రధాని నరేంద్రమోడీ గారి ఈ నెల 16వ తేదీన కర్నూలు జిల్లా పర్యటనను వ్యతిరేకిస్తూ కర్నూలు నగరంలో వామపక్షాల పార్టీల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కార్యాలయం నుండి కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు.**



అక్టోబర్ 15 బుధవారం ప్రధానమంత్రి కర్నూల్ రాకకు వ్యతిరేకిస్తూ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా ఈ కార్యక్రమవేదికపై లిసీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య,సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి కె.నాగరాజు ,సీపీఐ(ఎం ఎల్)లిబరేషన్ రాష్ట్ర నాయకులు పి.వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున,SUCI పార్టీ రాష్ట్ర నేతలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ,ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి ఎం.సత్యన్న,ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు ఎస్.బాలరాజు,చెన్నకేశవులు,పి.డి.ఎస్ యు జిల్లా నాయకులు కె.సోమశేఖర్, మద్రిస్వామి,మరియు రైతు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను అలవరచు కోవాలి

**అంగన్వాడీ టీచర్లు,ఎ ఎన్ ఎం లు విద్యార్థులకు భోజనానికి ముందు, ప్రతి సారి ఎలా చేతులు శుభ్రం చేసుకోవాలి అనే విషయాలపై అవగాహన కల్పించాలి: జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్**




**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,అక్టోబర్ 15:**



వ్యక్తిగత పరిశుభ్రతను ప్రతి ఒక్కరు అలవరచు కోవాలనీ జిల్లా కలెక్టర్ డా. ఎన్. వెంకటేశ్వర్ అన్నారు.బుదవారం స్థానిక కలెక్టర్ లోని సమావేశ మందిరము నందు విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్, ఐ సి డి ఎస్ పి.డి వసంత బాయి, విజయవాహిని చారిటబుల్ వారి తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్...ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని సంపూర్ణ ఆరోగ్యం కోసం చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. చేతులు శుభ్రంగా లేక పోతే దానికి ఉండే క్రిములు, బాక్టీరియా, వైరస్ లు మనం తీసుకొనే ఆహారం ద్వారా మన శరీరంలోకి వెళ్ళడం జరుగుతుందనీ, తద్వారా తీవ్ర అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. అంగన్వాడీ టీచర్లు, ఎ ఎన్ లు విద్యార్థులకు భోజనానికి ముందు, ప్రతి సారి ఎలా చేతులు శుభ్రం చేసుకోవాలి అనే విషయాలపై అవగాహన కల్పించాలని, రోజు దినచర్య గా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. చేతుల శుభ్రత ప్రాముఖ్యత తెలపడం కోసం ప్రతి సంవత్సరం అక్టోబర్ 15 వ తేదీని గ్లోబల్ హేండ్ వాషింగ్ డే గా జరుపుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో చేతులు ఎలా శుభ్రం చేసుకోవడం పై డెమో నిర్వహించడం జరిగింది. అనంతరం హ్యాండ్ వాషింగ్ డే పోస్టర్ లను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు..
ఈ కార్యక్రమంలో ఎ ఎన్ ఎం లు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక

# పొదుపు పండుగ వేడుకలకు ప్రధాని రాక

**సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ వేడుకల్లో పాల్గొననున్న ప్రధాని మోదీ**

**భారీ బహిరంగ సభకు బ్రహ్మాండమైన ఏర్పాట్లు**

**రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్న ప్రధాని**

**శ్రీశైల దివ్యక్షేత్రంలో మహాదేవుణ్ణి దర్శించుకోనున్న ప్రధాని మోదీ**

**ప్రధాని పర్యటన ఏర్పాట్లపై ముఖ్యమంత్రి నిరంతర పర్యవేక్షణ**

**వారం రోజుల నుంచి కర్నూలులో మకాం వేసిన మంత్రులు**

**కర్నూలు, నంద్యాల జిల్లాల్లో గురువారం ప్రధాని పర్యటన**



**అమరావతి, అక్టోబర్ 15:**

జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ధరల భారాన్ని తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేపడుతోంది. జీఎస్టీ సంస్కరణల నిర్ణయాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రచార కార్యక్రమాన్ని పండుగలా జరుపుతోంది. దసరా నుంచి దీపావళి వరకు సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పేరుతో ఈ ప్రచారాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రాష్ట్ర ప్రజలపై సుమారు రూ. 8 వేల కోట్ల మేర భారం తగ్గుతుందని ఓ అంచనా. ఈ క్రమంలో ప్రధాని తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేపడుతోంది. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు గురువారం ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రానికి రానున్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్ పోస్టు సమీపంలో జరిగే బహిరంగ సభలో ప్రధాని పాల్గొననున్నారు. అలాగే సభకు వచ్చే ముందు శ్రీశైలం దివ్యక్షేత్రానికి వెళ్లి జ్యోతిర్లింగ మూర్తి శివుణ్ణి, శక్తిపీఠంలో కొలువైన భ్రమరాంబిక దేవిని ప్రధాని మోదీ దర్శించుకుంటారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రధాని పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. 2024 ఎన్నికల తర్వాత అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కూటమి నేతృత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడిన తర్వాత ఏపీలో ప్రధాని విశాఖ, అమరావతి ప్రాంతాల్లో పర్యటించారు. గురువారం రాయలసీమ ప్రాంతంలో ప్రధాని పర్యటన జరగనుంది.

**జీఎస్టీ సంస్కరణలపై భారీ ప్రచారం... సభకు భారీ ఏర్పాట్లు**

జీఎస్టీ 2.0 నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ నుంచి భారీ ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమం చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఈ ప్రచారంలో భాగమైంది. మండల స్థాయి మొదలుకుని జిల్లా స్థాయి వరకు పెద్ద ఎత్తున జీఎస్టీ సంస్కరణలపై కార్యక్రమాలు నిర్వహించారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు రాష్ట్ర వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించారు. అలాగే వివిధ విద్యా సంస్థల్లో కూడా జీఎస్టీ సంస్కరణలపై రకరకాల పోటీలు నిర్వహించారు. వినియోగదారులకు జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే లబ్దిని ఇంటింటికి తిరిగి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగమే కాకుండా... కూటమికి చెందిన మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు కూడా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించారు. యోగా డే సందర్భంగా ప్రభుత్వం ఏ స్థాయిలో ప్రచారం చేపట్టిందో... ఇప్పుడు సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమాన్ని అంతే ప్రతిష్టాత్మకంగా తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. మండలాల వారీగా, జిల్లాల వారీగా జరుగుతున్న కార్యక్రమాల పర్యవేక్షణకు.. మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేకంగా ఓ డ్యాష్ బోర్డు ఏర్పాటు చేసుకుని మరీ జీఎస్టీ సంస్కరణలపై ప్రచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం, కూటమికి చెందిన మూడు పార్టీలు చేపట్టాయి. ప్రస్తుతానికి 90 వేలకు పైగా ఈవెంట్లను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించారు. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమం సూపర్ సక్సెస్ అయిన క్రమంలో కర్నూలులో ప్రధాని హాజరు కానున్న భారీ బహిరంగ సభను అంతే సక్సెస్ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసింది. వివిధ శాఖల సమన్వయంతో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా.. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది రాష్ట్ర ప్రభుత్వం. గత 15 రోజుల నుంచి వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు నిరంతరం కర్నూలు సభను మానిటర్ చేస్తున్నారు. సభకు వచ్చే వారికి భోజన సౌకర్యం మొదలుకుని... పార్కింగ్, సభలో సీటింగ్ ఏర్పాట్లు, మంచినీటి సరఫరా, తిరిగి వెళ్లేటప్పుడు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా... అసౌకర్యం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం భారీ ఎత్తున ఏర్పాట్లు చేసింది. ఇక ఉమ్మడి కర్నూలు జిల్లాల నుంచి భారీ ఎత్తున ప్రజలు ఈ సభకు వస్తారని అంచనా. లక్షలాది సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున దానికి తగ్గ ఏర్పాట్లు, బందోబస్తు చేపట్టారు. సభకు వచ్చే వారికి ప్రయాణ సౌకర్యం కల్పించారు. అలాగే భారీ బందోబస్తు చేశారు. సుమారు 1800 మంది బలగాలతో ప్రధాని సభకు బందోబస్తు పెడుతున్నారు. ఇక ట్రాఫిక్ జాంలు కాకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ డైవర్షన్లు పెట్టారు.

**ముఖ్యమంత్రి మానిటరింగ్... మంత్రుల మకాం**

ఇక ప్రధాని పర్యటనను సూపర్ సక్సెస్ చేసేందుకు సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూనే ఉన్నారు. అలాగే జీఎస్టీ సంస్కరణలపై క్షేత్ర స్థాయిలో జరుగుతున్న ప్రచారానికి సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉన్నారు. సభకు సంబంధించిన ఏర్పాట్లతో పాటు శ్రీశైల క్షేత్రాన్ని ప్రధాని సందర్శిస్తుండటంతో ఆ దేవాలయంలో ఏర్పాట్లను.. ప్రధాని దృష్టికి తీసుకురావాల్సిన అంశాలపై అధికారులతో ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం ఎప్పటికప్పుడు చర్చిస్తూనే ఉన్నారు. ఇక కర్నూలు జిల్లాలో మంత్రులు దాదాపు వారం రోజుల నుంచి మకాం వేశారు. సభ ఏర్పాట్లపై దగ్గరుండి పర్యవేక్షించారు. శాఖల వారీగా బాధ్యతలు పంచుకుంటూ.. సమిష్టిగా సభకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షించుకుంటూ వారం రోజుల నుంచి కర్నూలులోనే ఉన్నారు మంత్రులు.

**రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్న ప్రధాని**

కర్నూలు, నంద్యాల జిల్లాలో ప్రధాని పర్యటన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ భారీ ఎత్తున ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలను చేపట్టనున్నారు. మొత్తంగా రూ. 13,429 కోట్ల మేర అభివృద్ధి పనులకు మోదీ శ్రీకారం చుట్టనున్నారు. వీటిల్లో కొన్ని శంకుస్థాపనలు, కొన్ని ప్రారంభోత్సవాలు ఉండగా.. ఓ రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తున్నారు ప్రధాని. రూ. 9449 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు చేస్తుండగా... రూ. 1704 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించనున్నారు. ఇక రూ. 2276 కోట్ల విలువైన ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తున్నారు.

## అభివృద్ధి కార్యక్రమాల వివరాలివి:

విద్యుత్ ట్రాన్సమిషన్ వ్యవస్థకు శంకుస్థాపన రూ. 2886 కోట్లు ఓర్వకల్లు-కొప్పర్తి పారిశ్రామిక కారిడార్ శంకుస్థాపన - రూ. 4922 కోట్లుకొత్త వలస - విజయనగరం మధ్య 4వ లైన్ శంకుస్థాపన - రూ. 493 కోట్లుపెందుర్తి - సింహాచలం నార్త్ మధ్య రైల్ ఫ్లైఓవర్ లైన్ %-% శంకుస్థాపన - రూ. 184 కోట్లుసబ్బవరం-షీలానగర్ జాతీయ రహదారి -శంకుస్థాపన - రూ. 964 కోట్లురేణిగుంట - కడప - మదనపల్లె రోడ్డు ప్రారంభం - రూ. 82 కోట్లుకడప నెల్లూరు - చునియంపల్లి రోడ్లు ప్రారంభం రూ. 286 కోట్లుకనిగిరి బైపాస్ రోడ్ ప్రారంభం - రూ. 70 కోట్లుగుడివాడ-నూజెండ్ల వద్ద 4-లేన్ల రోడ్డు ఓవర్ బ్రిడ్జి ప్రారంభం %-% రూ. 98 కోట్లుకల్యాణదుర్గం - రాయదుర్గం - మొలకలమూరు రోడ్డు ప్రారంభం రూ. 13 కోట్లుపీలేరు నుండి కలసూర్ సెక్షన్ వరకు నాలుగు లేన్ల రోడ్ ప్రారంభం - రూ. 593 కోట్లునిమ్మకూరులోని %దీజూ%లో అడ్వాన్స్‌డ్ నైట్ విజన్ ప్రారంభం - రూ. 362 కోట్లుచిత్తూరులోని ఇండేన్ బాట్లింగ్ ప్లాంట్ ప్రారంభం రూ. 200 కోట్లుకొత్తవలస కొరాపుట్ రైల్వే డబ్లింగ్ పనులను జాతికి అంకితం %-% రూ. 546 కోట్లుశ్రీకాకుళం-అంగుల్ నాచురల్ గ్యాస్ పైప్‌లైన్ జాతికి అంకితం - రూ. 1730 కోట్లు

## ప్రధాని పర్యటన ఇలా..:

**ఢిల్లీ నుంచి నేరుగా కర్నూలు ఎయిర్ పోర్టుకు ప్రధాని చేరుకుని అక్కడి నుంచి శ్రీశైల దేవస్థానానికి చేరుకుంటారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు ప్రధాని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం శ్రీశైలంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం ప్రధానమంత్రి మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో కర్నూలు సభకు చేరుకుని సభలో పాల్గొంటారు. అనంతరం ప్రధాని హెలీకాప్టర్ ద్వారా కర్నూలు ఎయిర్ పోర్టుకు చేరుకుని.. ఢిల్లీకి తిరుగుపయనం అవుతారు.**

# అక్టోబరు 22 నుంచి నవంబరు 20వ తేదీ వరకు శ్రీకపిలేశ్వరాలయంలో కార్తీకమాస విశేష పూజ హెూమ మహెూత్సవాలు

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,అక్టోబర్ 15.**



పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని లోక కల్యాణం కోసం తిరుపతిలోని శ్రీకపిలేశ్వరస్వామివారి ఆలయంలో అక్టోబరు 22 నుంచి నవంబరు 20వ తేదీ వరకు నెల రోజుల పాటు విశేషపూజ హెూమ మహెూత్సవాలు జరుగనున్నాయి. అక్టోబరు 22వ తేదీన హెూమ మహెూత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ జరుగనుంది. అక్టోబరు 22 నుంచి 23వ తేదీ వరకు మొదటగా శ్రీగణపతిస్వామివారి హెూమం, అక్టోబరు 24 నుండి 26వ తేదీ వరకు శ్రీసుబ్రమణ్యస్వామివారి హెూమం, అక్టోబరు 27న శ్రీదక్షిణామూర్తి స్వామివారి హెూమం, అక్టోబరు 28న శ్రీ నవగ్రహ హెూమం జరుగనున్నాయి. అదేవిధంగా అక్టోబరు 29న శ్రీకాలభైరవ స్వామివారి హెూమం, అక్టోబరు 30 నుంచి నవంబరు 7వ తేదీ వరకు శ్రీ కామాక్షి అమ్మవారి హెూమం(చండీహెూమం), నవంబరు 8 నుంచి 18వ తేదీ వరకు శ్రీ కపిలేశ్వర స్వామివారి హెూమం(రుద్రహెూమం), నవంబరు 19న ధర్మశాస్త్ర హెూమం, నవంబరు 20న శ్రీచండికేశ్వరస్వామివారి హెూమం, త్రిశూలస్నానం, పంచమూర్తుల తిరువీధి ఉత్సవం నిర్వహించనున్నారు. గృహస్తులు (ఇద్దరు) రూ.500/- చెల్లించి ఒక రోజు హెూమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు. ఈ హెూమాల్లో పాల్గొనే గృహస్తులు కచ్చితంగా సంప్రదాయ వస్త్రధారణలో రావాల్సి ఉంటుంది. ఈ హెూమాల్లో భాగంగా అక్టోబరు 27న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యస్వామివారి కల్యాణం, నవంబరు 18న మాస శివరాత్రి నాడు శ్రీ శివపార్వతుల కల్యాణోత్సవం జరుగనున్నాయి. గృహస్తులు (ఇద్దరు) రూ.500/- చెల్లించి ఒక్కో కల్యాణంలో పాల్గొనవచ్చు.

**హెూమ మహెూత్సవాలకు విశేష ఆదరణ :**

శ్రీ కపిలేశ్వరాలయంలో టీటీడీ నిర్వహిస్తున్న హెూమ మహెూత్సవాలకు భక్తుల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. 2012వ సంవత్సరంలో ఈ హెూమాలను టీటీడీ ప్రారంభించింది. ఈ హెూమాల్లో పాల్గొంటున్న భక్తుల సంఖ్య ప్రతి ఏడాదీ పెరుగుతోంది. ఈ హెూమాలను సొంతంగా చేయించుకోవాలంటే ఖర్చుతో కూడుకున్న పనికావడంతో భక్తుల సౌకర్యార్థం సాముహికంగా ఈ హెూమాలను టీటీడీ నిర్వహిస్తోంది.

# అఫ్గాన్‌కు స్నేహహస్తంలో దౌత్యనీతి

ప్రపంచం చాలా విస్తృతం అయిన ప్రాంతం. ఎవరితో అయినా మంచిగా ఉండడమే అవసరం. దౌత్యనీతి కూడా అంతే. ఫలానా వారి కూటమిలో ఉన్నాం కనుక ఇతరులతో సంబంధ బాధవ్యాలు వద్దనుకునే రోజులు కావివి. ఎవరితో అయినా అంటే పొరుగుదేశాలతో సత్సంబంధాలు నెరపాల్సిందే. అఫ్గనిస్తాన్‌లో తాలిబన్ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఆ దేశ విదేశాంగ మంత్రి అమిర్‌ఖాన్ ముత్తఖీ ఇటీవల భారత్ రావడం, ఆ దేశం కూడా సత్సంబంధాలు కోరుకోవడానికి సూచికగా చూడాలి. మనం ఇరుగుపొరుగుతో మంచిగా ఉండాలని చూడడంలో తప్పులేదు. పాక్‌తో కూడా స్నేహహస్తం చాచినా అందిపుచ్చుకోలేని దౌర్భాగ్యం పాక్ పాలకులది. వారు భారత్‌లో ఉగ్రవాదులను ఉసిగొల్పుతున్న క్రమంలో ఇటీవల ఆపరేషన్ సిందూర్ తో గట్టిగా బుద్ధి చెప్పాం. అయినా దాని గుణం మారడం లేదు. ముఖ్యంగా తాలిబన్లకు పాక్‌తో గొడవులు ఉన్నాయి. మనతో ఎలాంటి గొడవు లేవు. ఈ క్రమంలో మనతో బంధం పటిష్టం చేసుకోవాలని, మన సాయం పొందాలని అఫ్గనిస్తాన్ కోరుకుంటోంది. దీనిని అంగీకరించడం ద్వారా పాక్‌కు చెక్ పెట్టే అవకాశం వచ్చింది. అఫ్గాన్‌తో స్నేహం వల్ల ప్రయోజనాలే తప్ప నష్టం లేదని విదేశాంగ నిపుణులు కూడా చెబుతు న్నారు. ఇదో రకంగా వ్యూహాత్మక అడుగుగా భావిస్తున్నారు. అలాగే చైనా, అమెరికాలకు చెక్ పెట్టే అవకాశం కూడా ఉంది. నిజానికి ఏ దేశ దౌత్య నీతి అయినా దాని సొంత ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుంది. అన్ని దేశాలూ స్వీయ ప్రయోజనాలకు అనుగుణంగా నడుచుకుంటాయి. రష్యాతో చమురు బేరంపై అమెరికా కక్షకట్టినా మనం పెద్దగా పట్టించుకోలేదు. సుంకాలు విధించినా మనం బెదరలేదు. ఇప్పుడు అమెరికాకు మెల్లగా తెలిసి వస్తోంది. భారత్ పవర్ ఏమిటో ట్రంప్ రుచి చూస్తున్నారు. ఈ క్రమంలో తాలిబాన్లతో చిగురిస్తున్న భారత మైత్రి కూడా అంతే. మనతో స్నేహం కోసం వచ్చిన వారిని కాదనలేం. అలాగే తాలిబన్ ప్రభుత్వాన్ని ఇప్పటికీ గుర్తించలేదు. ఓ రకంగా చెప్పాలంటే ఇదొక ఆసక్తికరమైన పరిణామంగానే చూడాలి. దీనిని కొందరు రాజకీయం చేస్తూ...తాలిబన్లతో జతకట్టడమేంటని విమర్శలు చేస్తున్నారు. ఇది వారి సంకుచిత ఆలోచనలను సూచిస్తుంది. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇలా వ్యవహరించడమేంటని దేశంలోని కొందరికి సహజంగా ఆశ్చర్యం కలిగించవచ్చు. కానీ విదేశాంగ విధానంలో ఇదో గొప్ప ముందడుగుగా చూడాలి. అఫ్ఘానిస్తాన్‌లోని తాలిబాన్లకు పాలానుభవం తక్కువ. మతఛాందసమే వారి ఎజెండా. అయితే దేశంలో ఇది సాగినా ప్రపంచంలో సాగదు. అందుకే వారు కూడా చెలిమి కోసం పరితపిస్తున్నారు. ఈ కారణంగానే వారు పాక్‌తో వైరం కారణంగా భారత్‌కు చేరువవుతున్నారు. అఫ్ఘానిస్తాన్ తాలిబాన్ల ప్రభుత్వాన్ని రష్యా మినహా భారత్‌తో సహా ప్రపంచ దేశాలు ఏవీ ఇప్పటి వరకు గుర్తించలేదు. అఫ్ఘానిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రి అమీర్‌ఖాన్ ముత్తఖీని మోదీ సర్కారు స్వాగతించడం మారుతోన్న దౌత్య సమీకరణాలకు సంకేతంగా చూడాలి. తాలిబాన్లు అనేవారిని సోవియట్ రష్యాకు వ్యతిరేకంగా పాక్,అ అమెరికా, ఇరాన్, ఇరాక్ లాంటి దేశాలు పెంచి పోషించాయి. అఫ్ఘానిస్తాన్‌లో సోవియట్ సేనలకు వ్యతిరేకంగా పోరాటం చేయడానికి అమెరికాతో సహా పాశ్చాత్య దేశాలన్నీ కలిసికట్టుగా పాక్ సహకారంతో తాలిబాన్లను రూపొందించారు. వీరంతా తిరుగుబాటు చేసి ఆనాటి దేశ అధ్యక్షుడు నజీబుల్లాను పదవీచ్యుతిడిని చేసి ఉరితీసి చంపారు. తాలిబాన్లకు వ్యతిరేకంగా పోరాడిన అహ్మద్ షా మసూద్‌కు భారత్ అన్ని విధాలుగా సహాయమందించింది. తాలిబాన్ల మొదటి ప్రభుత్వం 1996-2001లో అఫ్ఘానిస్తాన్‌లో పాకిస్థాన్‌కు ఆడింది ఆటగా సాగింది. ఆ తర్వాత అమెరికా, నాటో దేశాల చేతుల్లో కీలు బొమ్మలు అయిన పాలకులు 2021 వరకు అఫ్ఘానిస్తాన్‌ను పరిపాలించినా తాలిబాన్లను నిర్మూలించలేకపోయారు. అమెరికా నిష్క్రమణ అనంతరం 2021లో అఫ్ఘానిస్తాన్‌లో మళ్లీ అధికారాన్ని స్వాధీనం చేసుకున్న తాలిబాన్లు ఈ సారి పాక్ పాలకుల కనుసన్నలలో కాకుండా స్వతంత్రంగా బాహ్య ప్రపంచం వైపు చూడడం మొదలుపెట్టారు. పాకిస్థాన్‌తో విభేదిస్తూ తమ దేశ ప్రయోజనాలకే ప్రాధాన్య మివ్వడం ప్రారంభించారు. దీనికితోడు వారి సరిహద్దు సమస్య తీవ్రంగా ఉంది. ఫక్తూన్ ప్రాంతం తమదని వారు బ్రిటిష్ కాలం నుంచే పోరాడుతున్నారు. ఓ రకంగా బ్రిటిష్ గీసిన సరిహద్దును అఫ్గాన్లు ఎప్పుడూ సమర్థించడం లేదు. అంగీకరించడం లేదు. దాయాది దేశానికి ఊపిరాడనివ్వకుండా చేస్తోన్న తాలిబాన్లతో భారత్ వ్యూహాత్మక స్నేహం మన దేశ ప్రయోజనాలు లక్ష్యంగా ఉన్ననడంలో ఎలాంటి సందేహం లేదు. భారత్‌కు చెప్పుకోదగ్గ ఈ దౌత్య విజయం డోనాల్డ్ ట్రంప్ చేసిన గాయాల తర్వాత ఒక ఉపశమనంగా చూడాలి. గతంలో పాకిస్థాన్ చెప్పినట్లుగా తాలిబాన్ల అధినాయకుడు ముల్లా ఉమర్ నడువగా ఇప్పుడు అతని కుమారుడు, ప్రస్తుత రక్షణమంత్రి ముల్లా యాఖూబ్ మాత్రం భిన్నంగా నడుచుకుంటున్నాడు. అఫ్ఘానిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రి ముత్తఖీ భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశం కావడం పాకిస్తాన్‌ను కలవరపరిచిందనే చెప్పాలి. ఓవైపు అంతర్గత దాడులు, వేర్పాటు వాదలు విజృంభణ వంటి సమస్యలు ఎదుర్కొంటున్న పాక్ ఈ పరిణామాన్ని ఊహించలేదు.

అమెరికాతో జతకట్టిన సంబంరంలో భారత్‌కు పక్కలో బల్లెంగా మారాలని కలలు కంటున్న తరుణంలో ఇది ఓ కొత్త తలనొప్పి అని చెప్పక తప్పదు. ఇకపోతే పహల్గాంలో ఉగ్రదాడిని పాకిస్థాన్ పేరు ప్రస్తావిస్తూ అఫ్ఘానిస్తాన్ మాత్రం నిర్ద్వంద్వంగా ఖండించింది. ఇది మాములు విషయం కాదు. భారత దౌత్యనీతికి విజయం. మొత్తంగా మనకు వ్యతిరేకంగా అమెరికా పాక్‌ను దువ్వడం, అఫ్గాన్ మనకు చేరువ కావడం అన్నది ప్రపంచంలో మారుతున్న సమీకరణాల కు సంకేతంగా చూడాలి. ఇందులో దేశ ప్రయోజనాలే తప్ప మరోటి ఎంతమాత్రం లేదు.

# తల్లి నమ్మకాన్ని నిలబెట్టిన మహాలక్ష్మిలు



**చిత్తూరు:** 18 ఏళ్ల క్రితం ఆ కుటుంబం.. ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయింది. పైగా నలుగురు ఆడపిల్లలు.. ఒక మగపిల్లాడు ఉన్నా.. కనీసం ఏదో ఒక పని చేసి తల్లికి ఆసరాగా ఉండేవాడు. కానీ, తల్లి ఒక్కతే నలుగురు కూతుర్లను సాకాలి. అయినా ఆమె వెనుకడుగు వేయలేదు. కూతుర్లకు ధైర్యం చెప్పింది. వారిలోని ప్రతిభను గుర్తించి వెన్ను తట్టింది. మీకు నేనున్నాను.. మీరు బాగా చదువుకోండి అని తన రెక్కలు ముక్కలు చేసి వారిని బాగా చదివించింది. ఫలితంగా ఆ ఇంట్లోని నలుగురు ఆడపిల్లలు.. నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఔరా అనిపించారు. చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం వేపమాకులపల్లెకు చెందిన సీతప్పగారి మునివెంకటప్ప, గౌరమ్మ దంపతులకు వీణాకుమారి, వాణి, వనజాక్షి, శిరీష. ఆరుగాలం కష్టపడినా... ఎన్ని పెట్టుబడులు పెట్టినా.. వ్యవసా యంలో నష్టమే తప్ప లాభం రాలేదు. అయినా రాజీ పడకుండా పిల్లల్ని ఉన్నతంగా తీర్చిదిద్దాలనుకున్నారా తల్లిదండ్రులు. కానీ, 2007లో మునివెంకటప్ప అనారోగ్యంతో మృతి చెందారు. ఆ సమయంలో పిల్లలు ఆ తల్లి కష్టాన్ని గుర్తించి.. వీలు దొరికినప్పుడల్లా ఇంటి పని, వ్యవసాయంలో సాయం చేసేవారు. అలా నలుగురు కూతుర్లు డిగ్రీ పూర్తిచేశారు. ప్రభుత్వ ఉద్యోగాల సాధనే లక్ష్యంగా నిరంతరం శ్రమించి పోటీ పరీక్షలకు హాజరయ్యారు. ఎన్ని కష్టాలున్నా.. మొక్కవోని దీక్షతో ప్రయత్నించిన వారిని విజయం వరించింది. నేడు ఆ ఇంట్లో నలుగురు ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం అహర్నిశలు శ్రమించే ఎంతోమందికి వీరు ఆదర్శంగా నిలిచారు.

# వైఎస్ జగన్ తిరుమలకు వెళుతున్నారా?..

**ఆంధ్రప్రదేశ్:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు సంబంధించి సోషల్ మీడియాలో ఓ ప్రచారం జరుగుతోంది. ఆయన ఈ నెల 28న తిరుమల శ్రీవారి దర్శనం కోసం వెళుతున్నారంటూ జోరుగా ప్రచారం జరుగుతోంది. వైఎస్ జగన్ షెడ్యూల్‌లో ఈ వారం తిరుమల పర్యటన కూడా ఉందంటూ కొందరు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. రెండు రోజులుగా జగన్ తిరుమల పర్యటన అంటూ ట్వీట్‌లు వైరల్ అవుతున్నాయి. 'ఈ వారం వైఎస్ జగన్ గారి షెడ్యూల్ 26-08-2025 తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో పొలిటికల్ అడ్వైజరీ సమావేశం.. 27-08-2025 తిరుమల శ్రీవారి వేంకటేశ్వర స్వామి దర్శనం.. 28-08-2025 చెన్నై ప్రైవేట్ ప్రోగ్రామ్' ఉంటుందని చెబుతూ ప్రచారం చేస్తున్నారు. కొందరు ఈ నెల 27న తిరుమలకు వెళుతున్నారంటూ కూడా ప్రచారం చేస్తున్నారు. అయితే వైఎస్ జగన్ తిరుమలకు వెళ్లడం లేదంటూ పార్టీ శ్రేణులే అంటున్నాయి. 'ఈ నెల 28న తిరుమలకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు అనేది పూర్తిగా అవాస్తవం.. జగన్ గారి పర్యటన వివరాలు ఏవైనా పార్టీ అఫీషియల్ అకౌంట్ నుండి ప్రకటించడం జరుగుతుంది' అంటున్నారు.

ఇప్పటి వరకు వైఎస్ జగన్ తిరుమల పర్యటనపై ఎలాంటి అధికారిక సమాచారం లేదంటున్నారు. జగన్ మాజీ ముఖ్యమంత్రి కాబట్టి షెడ్యూల్ ముందే నిర్ణయిస్తారు.. మరో మూడు రోజులే ఉండటం.. ఇప్పటి వరకు సమాచారం లేకపోవడంతో ఈ వారంలో తిరుమల వెళ్లడం అసాధ్యమంటున్నారు. అంతేకాదు జగన్ ఈ నెల 27న తిరుమలకు వెళ్లడానికి అవకాశం ఉండదు అంటున్నారు.. మరికొందరు ఒక అడుగు ముందుకేసి.. 'తిరుమలకు జగన్ వెళుతున్నారని.. అన్యమతస్తుడు కాబట్టి డిక్లరేషన్ మీద సంతకం పెడితేనే స్వామి వారి దర్శనం అంటున్న టీటీడీ.. గతంలో మాదిరిగా డిక్లరేషన్ ఇచ్చేది లేదంటున్న వైసీపీ' అంటూ ప్రచారం చేస్తున్నారు. అయితే వైఎస్ జగన్ తిరుమల పర్యటనపై అసలు క్లారిటీనే లేదంటున్నారు. మొత్తం మీద వైఎస్ జగన్ తిరుమల పర్యటన పేరుతో పెద్ద హడావిడి చేస్తున్నారు.. కానీ అదంతా ఫేక్ అంటున్నారు.

# ఒక్క యాప్ ఉంటే చాలు పండగే..

**విజయవాడ:** ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం సరికొత్త అస్త్రాన్ని సిద్ధం చేసింది! నగరంలో ట్రాఫిక్ రద్దీ వివరాలు తెలుసుకునేందుకు, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించేందుకు వీలుగా ఏఐ ఆధారిత యాప్‌ను రూపొందించారు. వర్ష సూచనలు, రైలు, బస్సు వివరాలతో పాటు ఈ-చలానాలు కూడా చెల్లించవచ్చు. ఇంతకీ ఈ యాప్ ఎలా పనిచేస్తుంది? ప్రజలకు ఇది ఏ విధంగా ఉపయోగపడుతుంది, వేచి చూడాల్సిందే!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. రాష్ట్ర రాజధాని అమరావతి పరిదిలోకి వచ్చే విజయవాడ నగరంలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం దిశగా కీలక ముందడుగు వేశారు. విజయవాడ పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబు ఒక కొత్త యాప్‌ను తయారు చేయిస్తున్నారు. ఇది ఆధారితమైనది.. త్వరలో డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా దీనిని ప్రారంభిస్తారు. ఈ యాప్ ట్రాఫిక్ జామ్ సమస్యకు చెక్ పెట్టొచ్చంటున్నారు.

పోలీసులు వాడుతున్న 'అస్త్రం' అనే ఏఐ టూల్ ఇకపై ప్రజలకు కూడా అందుబాటులోకి రానుంది. గతేడాది దసరా నుంచి పోలీసులు దీన్ని ఉపయోగించనున్నారు. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి టెలిగ్రామ్ ద్వారా సమాచారం పంపుతున్నారు.. ఇది బాగా పనిచేయడంతో ప్రజలకు కూడా ఈ సేవలు అందించాలని నిర్ణయించారు. దీని ద్వారా ట్రాఫిక్ రద్దీ గురించి సీఐలు, ఎస్సైలకు తెలుస్తుంది. ఆ సమాచారంతో ట్రాఫిక్‌ను కంట్రోల్ చేస్తున్నారు. ఈ టూల్ బాగా పనిచేయడంతో ప్రజలకు కూడా అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. త్వరలోనే ఇది యాప్ రూపంలో ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ఇది ట్రాఫిక్ రద్దీ గురించి హెచ్చరిస్తుంది. ఈ యాప్‌లో నగర మ్యాప్‌ను జత చేస్తారు. దీని ద్వారా అన్ని రూట్లలో ట్రాఫిక్ ఎలా ఉందో తెలుసుకోవచ్చు. ఒకవేళ 300 మీటర్ల వరకు వాహనాలు ఆగిపోతే, ట్రాఫిక్ మధ్యస్తంగా ఉందని చూపిస్తుంది. 300 నుంచి 500 మీటర్ల వరకు ఆగిపోతే, ట్రాఫిక్ ఎక్కువగా ఉందని చూపిస్తుంది. ట్రాఫిక్ అంతకంటే ఎక్కువ దూరం ఆగిపోతే మళ్లీ అలర్ట్ వస్తుంది. మొబైల్‌లో జీపీఎస్ ఆన్ చేసుకుంటే ట్రాఫిక్ వివరాలు తెలుసుకోవచ్చు. రద్దీగా ఉంటే ప్రత్యామ్నాయ మార్గాలను కూడా చూపిస్తుంది. వర్షం పడి రోడ్లపై నీరు నిలిస్తే ఆ సమాచారం కూడా తెలుసుకోవచ్చు. ప్రభుత్వ కార్యక్రమాల వల్ల ట్రాఫిక్ మళ్లింపులు ఉంటే, గ్రీన్ ఛానల్ ఉన్న వీవీఐపీల వాహనాలు వెళ్తున్నప్పుడు నోటిఫికేషన్లు వస్తాయి.



'మనం ఎక్కడ ఉన్నాం, ఆ ప్రాంతంలో ట్రాఫిక్ ఎలా ఉంది, . ఒకవేళ ట్రాఫిక్ ఎక్కువగా ఉంటే వేరే దారిలో ఎలా వెళ్లాలి' అని కూడా సూచిస్తుంది. ఈ కొత్త యాప్ ద్వారా రైళ్లు, బస్సుల వివరాలు తెలుసుకోవచ్చు. వాతావరణ సమాచారం కూడా తెలుసుకోవచ్చు. అంతేకాదు, ఈ-చలానాలు కూడా చెల్లించవచ్చు.. వాహనం నంబర్ ఎంటర్ చేస్తే పేమెంట్ గేట్‌వేకు వెళ్లేలా దీనిని తయారు చేశారు. వీటితో పాటుగా వర్షం పడే అవకాశం, ఉష్ణోగ్రత, గాలిలో తేమ వంటి వివరాలు ప్రతి గంటకు అప్‌డేట్ అవుతాయి. మొత్తం మీద ట్రాఫిక్ కంట్రోల్ సహా వాతావరణ హెచ్చరికలు.. ఇలా ఈ యాప్ ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయంటున్నారు.

# డ్వాక్రా మహిళలకు శుభవార్త.. ఒక్కొక్కరికి రూ.12వేలు...

**ఆంధ్రప్రదేశ్:** మంత్రి నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ మహిళలకు శుభవార్త తెలిపారు. 'స్త్రీ శక్తి' పథకం విజయవంతంగా కొనసాగుతోందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని గుర్తు చేశారు. ర్యాపిడోతో కలిసి వెయ్యి మందికి పైగా మహిళా డ్రైవర్లకు ఉద్యోగాలు కల్పించడం సంతోషంగా ఉందని, మహిళలు ఈవీ వాహనాలు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం రాయితీ ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. రవాణా అనేది కేవలం ప్రయాణమే కాదని, ఇది ఒక అవకాశమని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు మంత్రి నారా లోకేష్ మరో తీపికబురు చెప్పారు. 'స్త్రీ శక్తి' పథకం విజయవంతమైందని.. ఈ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ర్యాపిడోతో కలిసి వెయ్యి మందికి పైగా మహిళా డ్రైవర్లకు ఉద్యోగాలు కల్పించడం సంతోషంగా ఉందన్నారు. మహిళలు ఈవీ వాహనాలు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం రాయితీ ఇస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. రవాణా అంటే కేవలం ప్రయాణం మాత్రమే కాదు.. ఇది అవకాశం అన్నారు. మంత్రి ఇది మంచి ప్రభుత్వం అంటూ విజయవాడకు చెందిన మహిళ ర్యాపిడో బైక్ నడుపుతున్న వీడియోను ఆమె సక్సెస్ స్టోరీగా లోకేష్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.



'ఆమె స్వాతంత్ర్యం గురించి కలలు కనేది.. ఇప్పుడు ఆ దిశగా ప్రయాణిస్తోంది. మన SthreeShakti ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతం అయింది. ఇప్పుడు Rapido Bikeతో కలిసి ఒక ప్రకటన చేస్తున్నాము. 1000 మందికి పైగా ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు డ్రైవర్లుగా మారారు. ఆంధ్రప్రదేశ్‌లోని మహిళలు EV కొనుగోలు కోసం బైక్ లోన్లు తీసుకుంటున్నారు. వాళ్ళు గర్వంగా సంపాదిస్తున్నారు. mobility అనేది ప్రయాణం మాత్రమే కాదు.. ఇది అవకాశం, గౌరవం, ఆశ అంటున్నారు. ఇది మహిళలకు ఒక గొప్ప అవకాశం' అన్నారు మంత్రి లోకేష్.

విజయవాడ కేదారేశ్వరపేటకు చెందిన భవాని ర్యాపిడో డ్రైవర్‌గా ఉపాధి పొందుతున్నారు. ఆమె డ్వాక్రా రుణం తీసుకుని స్కూటీ కొనుగోలు చేశారు.. ర్యాపిడో నడుపుతూ ఆమె తన కుటుంబాన్ని పోషిస్తున్నారు. తన భర్త ఉద్యోగం చేయలేని పరిస్థితుల్లో ఉన్నారని.. అయినా కానీ తాను కష్టాలకు కుంగిపోకుండా ర్యాపిడో ద్వారా కుటుంబానికి అండగా నిలిచానన్నారు. ర్యాపిడో ద్వారా ప్రతి నెలా సంపాదిస్తున్న డబ్బులుతో తన కుటుంబ అవసరాలు తీరుతున్నాయన్నారు. తన పిల్లల్ని చదివించుకుంటున్నట్లు తెలిపారు. వాస్తవానికి స్కూటీ విలువ రూ.లక్షా20వేలని.. కానీ ప్రభుత్వం రూ.12 రాయితీ కల్పిస్తోందన్నారు. మిగిలిన డబ్బుల్ని కూడా బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తున్నారని తెలిపారు. అయితే తనకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్వాక్రా మహిళల్లో డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారికి ఈ ఎలక్ట్రిక్ వాహనాలు ఇస్తోంది. బైక్, స్కూటీ లేదా ఆటో డ్వాక్రా గ్రూప్ ద్వారా తీసుకుంటే సబ్సిడీ కూడా ఇస్తారు. అంతేకాదు, వాహనం కొనడానికి బ్యాంకు రుణం కూడా ఇప్పిస్తారు. ఈ పథకం ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందవచ్చు. స్కూటీ లేదా బైక్ కొంటే రూ.12 వేలు సబ్సిడీ వస్తుంది.. ఆటో కొంటే రూ.30 వేలు సబ్సిడీ ఇస్తారు. ఈ వాహనాలు కొనుగోలు చేయడానికి బ్యాంకు ద్వారా రుణం కూడా ఇప్పిస్తారు. మరింత సమాచారం కోసం ఆయా జిల్లాలోని మెప్మా అధికారులను కలవండి. చాలా నగరాల్లో మహిళలు ఈ పథకం ద్వారా ఉపాధి పొందుతున్నారు. ఈ డబ్బుతో ఇల్లు గడుపుకోవడానికి, పిల్లలను చదివించడానికి ఉపయోగపడుతుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు.

# తొలి ప్రయత్నంలో ప్రభుత్వ టీచర్ ఉద్యోగం..

**2017లో మామిడికుదురు జెడ్పీ హైస్కూల్‌లో ఉన్న సార్వత్రిక విద్యాపీఠం ద్వారా ఇంటర్ పూర్తి చేశారు. అనంతరం భీమిలిలోని కాలేజీలో డీఎడ్ పూర్తిచేశారు. ఆ తర్వాత డీఎస్సీపై ఫోకస్ పెట్టారు షంషుద్దీన్.. పగలు తాపీపని చేసుకుంటూ.. రాత్రి సమయంలో, విరామ సమయంలో చదువుకున్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ రాగానే మరింత ఫోకస్ పెట్టారు.. అయితే తొలి ప్రయత్నంలోనే షంషుద్దీన్ కల నెరవేరింది.**


**కోనసీమ:** జిల్లాకు చెందిన మహ్మద్ షంషుద్దీన్ పేదరికాన్ని జయించి టీచర్ ఉద్యోగం సాధించారు. తండ్రి లేని షంషుద్దీన్ కుటుంబ పోషణ కోసం తాపీ పని చేస్తూనే రాత్రిపూట చదువుకున్నారు. డీఎస్సీలో 87.7087 మార్కులు సాధించి బీసీ(ఈ) కేటగిరీలో మొదటి ర్యాంకు సాధించారు. తొలి ప్రయత్నంలోనే ఉపాధ్యాయుడిగా ఎంపికైన షంషుద్దీన్ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. అతని కష్టానికి ఫలితం దక్కిందని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


జీవితంలో ఓ లక్ష్యం ఉంటే ఎన్ని కష్టాలు ఎదురైనా ఎదుర్కొని విజయం సాధించొచ్చని నిరూపించారు ఓ యువకుడు. జీవితంలో ఆటుపోట్లను తట్టుకుని గెలుపును అందుకున్నారు. పగలు తాపీ పని చేసుకుంటూ రాత్రి చదువుకుని.. టీచర్ ఉద్యోగం సంపాదించారు. ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ నియామకాలకు సంబంధించి మెరిట్ జాబితా విడుదలకాగా.. పేద కుటుంబం నుంచి కష్టాలను దాటుకుని తొలి ప్రయత్నంలోనే ఉపాధ్యాయుడు కాబోతున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లామామిడికుదురు మండలం మగటపల్లికి చెందిన మహ్మద్ షంషుద్దీన్ తాపీపని చేస్తూనే ఉపాధ్యాయ ఉద్యోగం కోసం ప్రయత్నించారు. ఎస్జీటీ తెలుగు ఉపాధ్యాయుడిగా 87.7087 మార్కులతో జిల్లాలో 46వ ర్యాంకు, బీసీ(ఈ)లో మొదటి ర్యాంకు సాధించారు.


తండ్రి ఖాసిం షంషుద్దీన్ చిన్నతనంలోనే చనిపోయారు.. కష్టపడి చదివి పదో తరగతిలో 529 మార్కులు సాధించారు. పాపం పేదరికం కారణంగా చదువును ఆపేయాల్సిన పరిస్థితి వచ్చింది.. షంషుద్దీన్ సోదరులు షాబుద్దీన్, నసీరుద్దీన్‌తో కలిసి తాపీ పని చేసుకున్నారు. ముగ్గురు కలిసి తాపీ పనికి వెళితే కానీ పూట గడవని పరిస్థితి.. కానీ షంషుద్దీన్‌కు మాత్రం బాగా చదువుకోవాలని ఆశ. అయితే ఈ విషయం తెలుసుకున్న తల్లి వలీజాన్.. సోదరులు షాబుద్దీన్, నసీరుద్దీన్ షంషుద్దీన్‌ను ప్రోత్సహించారు.

తల్లి, సోదరులు ఇచ్చిన స్ఫూర్తితో షంషీద్దీన్ ఆరేళ్ల విరామం తర్వాత తొలి అడుగు వేశారు. చదువుకోవాలని నిర్ణయం తీసుకుని.. 2017లో మామిడికుదురు జెడ్పీ హైస్కూల్‌లో ఉన్న సార్వత్రిక విద్యాపీఠం ద్వారా ఇంటర్ పూర్తి చేశారు. అనంతరం భీమిలిలోని కాలేజీలో డీఎడ్ పూర్తిచేశారు. ఆ తర్వాత డీఎస్సీపై ఫోకస్ పెట్టారు షంషుద్దీన్.. పగలు తాపీపని చేసుకుంటూ.. రాత్రి సమయంలో, విరామ సమయంలో చదువుకున్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ రాగానే మరింత ఫోకస్ పెట్టారు.. అయితే తొలి ప్రయత్నంలోనే షంషుద్దీన్ కల నెరవేరింది. ఎన్ని కష్టాలు ఎదురైనా సరే చదువుపై ఫోకస్ పెట్టి తాపీ పనులు చేసుకుంటూ ఉపాధ్యాయుడిగా కొలువు సాధించిన షంషుద్దీన్ ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు. ఆయన్ను అందరూ అభినందిస్తున్నారు.. అతడి కుటుంబసభ్యులు ఆనందంలో ఉన్నారు.

# సోషల్ మీడియాకి అడిక్ట్ అయ్యారా..









సోషల్ మీడియాలో దీనిని చాలా మంది వాడతారు. దీంతో చాలా టైమ్ వేస్ట్ అవుతుంది. అయితే, ఈ అలవాటు నుంచి బయట పడాలంటే ఏం చేయాలో తెలుసుకోండి. సోషల్ మీడియా నుంచి బయటపడాలంటే ముందుగా అవసరం లేని యాప్స్ నుంచి వచ్చే నోటిఫికేషన్స్ ఆఫ్ చేయండి. అదే విధంగా ప్రతిరోజూ మీరు వాడే యాప్స్‌ని మాత్రమే ట్రాక్ చేసి వాటికి ఎంత టైమ్ కేటాయిస్తున్నామో చూసి దానిని బట్టి అందులోనుంచి బయటపడండి.

ప్రైవసీ సెట్టింగ్స్.. రెగ్యులర్‌గా కొన్ని నోటిఫికేషన్స్ వస్తాయి. అవన్నీ మనల్ని డిస్టర్బ్ చేస్తాయి. అలా కాకుండా ఉండాలంటే వాటన్నింటిని ప్రైవసీ సెట్టింగ్స్ చెక్ చేసి ఆ నోటిఫికేషన్స్ ఆఫ్ చేయండి. ఫోన్‌లోని సోషల్ మీడియా యాప్స్ అన్నింటిని ఫోల్డర్‌లోకి తీసుకుని హైడ్ చేయండి. దీంతో మనం వెంటనే వాటిని ఓపెన్ చేయం. ఈ 5 ఫాలో అయితే లైఫ్‌లో సక్సెస్ అవుతారు..?

ఎగ్జిట్ అవ్వడం.. సోషల్ మీడియాలో కొన్ని అవసరం లేని విషయాల గురించి కొంతమంది అదే పనిగా ఫార్వర్డ్ మెసేజ్‌లు చేస్తుంటారు. అలా మరీ ఇబ్బందిగా ఉంటే ఆ యాప్ నుంచి, గ్రూప్స్ నుంచి ఎగ్జిట్ అవ్వడం మంచిది. రోజుకి కొంత.. ఒకేసారి సోషల్ మీడియా నుంచి బయటపడడం కుదరదు. కాబట్టి, రోజుకి కొంత టైమ్ పెట్టుకుని ఆ టైమ్‌లో సోషల్ మీడియా బ్రౌజ్ చేయండి. దీని వల్ల సోషల్ మీడియా వాడిన ఫీలింగ్ కూడా ఉంటుంది. లాగ్ ఔట్.. అదే విధంగా, సోషల్ మీడియా అకౌంట్స్ నుంచి ఎగ్జిట్ అయ్యేటప్పుడు లాగ్ ఔట్ చేయడం మంచిది. ఇలా చేస్తే ఆ యాప్స్ నుంచి నోటిఫికేషన్స్ రావు.


# ఇంట్లో పూల చెట్లు పెంచితే కలిగే లాభాలు..











పూలు అంటే చాలా మందికి ఇష్టం. వీటిని ఇంట్లోనే పెంచడం వల్ల చాలా లాభాలు ఉన్నా యి. వీటిని చూస్తేనే ఎంతో ఆనందంగా ఉంటుంది. అయితే, వీటితో పాటు ఆరోగ్యానికి కూడా కొన్ని లాభాలు ఉన్నాయని అధ్యయ నాలు చెబుతున్నాయి. వాటి గురించి తెలుసుకోండి. అధ్యయనాల ప్రకారం ఇంట్లో పూల మొక్కలు ఉంటే ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. వీటిని చూస్తూ వాటిని కలుపు తీయడం, చక్కగ పెంచడం వంటివన్నీ కూడా స్ట్రెస్ రిలీఫ్‌గా పనిచేస్తుందట. వీటి సువాసనల వల్ల మానసిక ప్రశాంతత ఉంటుంది. దీంతో పాటు నిద్రపోవడానికి కూడా హెల్ప్ అవుతాయి. ఇంట్లో పూలు మొక్కలు ఉంటే ఆ ఇల్లు ఎంత అందంగా కనిపిస్తుంది. కాబట్టి, ఇంట్లో ఈ మొక్కలు పెంచండి. చూడడానికి చాలా అందంగా ఉంటుంది. అదే విధంగా, ఆ మొక్కలకి పూలు పూచినప్పుడు మీరేదో సాధించినట్లుగా ఆనందాన్నిస్తుంది. గాలిని ప్యూరిఫై.. చుట్టూ ఉన్న గాలిని ప్యూరిఫై చేయడంలో ఈ మొక్కలు బాగా హెల్ప్ చేస్తాయి. ఇవి మంచి శ్వాసని కూడా అందిస్తాయి. దీంతో పాటు వాటిని మీరు చూసుకోవడం ఓ రకమైన రెస్పాన్సిబుల్‌గా ఫీల్ అవుతారు. పూలు ఉంటే ఆ చుట్టూ సీతాకోకచిలుకలు వస్తాయి. వాటిని చూడగానే చాలా అందంగా అనిపిస్తాయి. మనసు బాలేనప్పుడు ఇలాంటివి ఓ పాజిటివిటీని అందిస్తాయి. దీంతో పాటు.. మొక్కలు మీ చుట్టూ ఉండే వెదర్‌ని కూడా బ్యాలెన్స్‌గా ఉంచుతాయి. మరీ వేడిగానూ మరీ చల్లగానూ లేకుండా చేస్తాయి.

# చుండ్రు సమస్య తగ్గట్లేదా..?











చుండ్రు సమస్య కారణంగా చాలా మంది బాధపడుతుంటారు. కొన్ని టిప్స్ ఫాలో అయితే.. ఇంట్లో చుండ్రు సమస్యను దూరం చేసుకోవచ్చు.

చుండ్రు.. చాలామంది ఎదుర్కొనే సాధారణ సమస్య. అమ్మాయిలనే కాదు, అబ్బాయిలు కూడా ఈ సమస్య కారణంగా ఇబ్బంది పడుతుంటారు. వాతావరణంలో కలిగే మార్పులు, మన శరీరంలో హార్మోన్ల స్థాయుల్లో జరిగే మార్పులు, జుట్టును సరిగ్గా శుభ్రం చేసుకోకపోవడం, జుట్టు ఆరకముందే జడ వేసుకోవడం వంటి కారణాల వల్ల చుండ్రు ఏర్పడే అవకాశం ఉంది. చుండ్ర కారణంగా.. దురద, జుట్టు నిర్జీవంగా మారడం, జుట్టు విపరీతంగా రాలుతుంది. చుండ్రు సమస్యను చెక్ పెట్టడానికి కొన్ని చిట్కాలు సహాయపడతాయి అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.?

టీ ట్రీ ఆయిల్..టీ ( టీ ఆయిల్‌లో యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇవి చుండ్రుకు కారణమయ్యే.. ఫంగస్‌ను తొలగించడానికి తోడ్పడుతుంది. కొబ్బరి, ఆలివ్ ఆయిల్ వంటి క్యారియర్ ఆయిల్‌లో కొన్ని చుక్కల టీ ట్రీ ఆయిల్ మిక్స్ చేసి, దీన్ని తలకు అప్లై చేయండి. దీన్ని గంట పాటు ఆరనిచ్చి.. తేలికపాటి షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చుండ్రు సమస్యకు చెక్ పడుతుంది.

యాపిల్ సైడర్ వెనిగర్.. యాపిల్ సైడర్ వెనిగర్ స్కాల్ప్‌ని సమతుల్యం చేస్తుంది. ఇది చుండ్రు పెరుగుదలకు దోహదపడే.. ఈస్ట్ పెరుగుదలను తగ్గిస్తుంది. ఆపిల్ సైడర్ వెనిగర్, నీళ్లను సమాన భాగాలుగా తీసుకుని మిక్స్ చేయండి. దీన్ని తలకు అప్లై చేయండి. దీన్ని 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనిచ్చే.. తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండుసార్లు రిపీట్ చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.


కలబంద.. కలబందలో సీథింగ్, యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి చుండ్రు వల్ల కలిగే దురద, పొట్టును తగ్గించడానికి తోడ్పడతాయి. తాజా కలబదం గుజ్జును తలకు అప్లై చేసి సున్నితంగా మసాజ్ చేయండి. దీన్ని 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత సున్నితమైన షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.

పెరుగు, నిమ్మరసంతో.. చుండ్రు సమస్యను తగ్గించడానికి పెరుగు, నిమ్మరసం ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. ఇందుకోసం నాలుగు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడిలో రెండు టేబుల్‌స్పూన్ల నిమ్మరసం వేసి కలపాలి. ఆపై ఆ మిశ్రమంలో పెరుగు వేస్తూ పేస్ట్ అయ్యేంత వరకు ఉండలు లేకుండా మృదువుగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసుకొని అరగంట పాటు ఉంచుకోవాలి. ఇప్పుడు గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరిపోతుంది. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.

కొబ్బరి నూనె.. కొబ్బరి నూనె స్కాల్ప్‌కు తేమనందిస్తుంది. కొబ్బరి నూనె మాడును తేమగా ఉంచుతుంది, ఈస్ట్ పెరుగుదలను నివారిస్తుంది, చివరికి చుండ్రు సమస్యను తగ్గిస్తుంది. కొబ్బరి నూనెను డబుల్ బాయిల్ మెథడ్‌లో వేడి చేసి.. తలకు మసాజ్ చేయండి. రాత్రంతా అలాగే ఉంచి, మరుసటి రోజు ఉదయం మైల్డ్ షాంపూతో తలస్నానం చేయండి.

వేప నూనె.. వేప నూనెలో యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. ఇవి చుండ్రుకు కారణం అయ్యే.. ఫంగస్‌ను తొలగిస్తాయి. కొబ్బరి నూనె, బాదం నూనె వంటి క్యారియర్ ఆయిల్‌లో.. కొన్ని చుక్కల వేప నూనె మిక్స్ చేసి తలకు అప్లై చేసి మసాజ్ చేయండి. దీన్ని గంటపాటు అలానే ఉంచి.. తేలికపాటి షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చుండ్ర సమస్య దూరం అవుతుంది. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# ఫిట్‌నెస్ మెరుగుపడితే.. ప్రోస్టేట్ క్యాన్సర్ రిస్క్ తగ్గుతుందా..



పురుషులు.. వార్షిక కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్‌ను మూడు శాతం లేదా అంతకంటే ఎక్కువ పెంచితే.. ప్రోస్టేట్ క్యాన్సర్ ముప్పును దాదాపు 35 శాతం తగ్గించవచ్చని ఓ తాజా అధ్యయనం స్పష్టం చేసింది. ప్రోస్టేట్ క్యాన్సర్ పురుషులలో వచ్చే రెండవ అత్యంత సాధారణ క్యాన్సర్. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, 2020లో 10 మిలియన్ల మంది ప్రజలు ప్రోస్టేట్ క్యాన్సర్ కారణంగా మరణించారు. అదే ఏడాది, ప్రపంచవ్యాప్తంగా 1.41 మిలియన్ల మంది వ్యక్తులు ప్రోస్టేట్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారని అంచనా. ఇది ప్రపంచంలో నాల్గవ అత్యంత సాధారణ క్యాన్సర్‌గా గుర్తించారు.ఫ్రోస్టేట్ గ్రంధి వాల్‌నట్ సైజ్‌లో ఉంటుంది. పురుషులలో పునరుత్పత్తికి ప్రోస్టేట్ గ్రంథే కీలకం. టెస్టిస్ స్పెర్మ్ ఉత్పత్తి చేస్తే.. అవి తేలికగా ఈదుతూ వెళ్లేందుకు అవసరమైన లిక్విడ్ ప్రోస్టేట్ గ్రంధి ఉత్పత్తి చేస్తుంది. స్మెర్మ్.. ఎగ్ దగ్గరకు వెళ్లే వరకు అవి చనిపోకుండా ప్రోటీన్లూ, ఎంజైములూ, గ్లూకోజూ, కాస్తంత కొవ్వుల సాయంతో ఈ లిక్విడ్ రక్షిస్తుంది. ప్రోస్టేట్ గ్రంధిలోని కణాలు నియంత్రణలో లేనప్పుడు ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. మేయో క్లినిక్ ప్రకారం, ప్రోస్టేట్‌లోని కణాల్లో మార్పులు జరిగినప్పుడు ఇది వచ్చే అవకాశం ఉంది. ఇలా అసాధారణంగా పేరుకుపోయిన కణాలు కణితిని ఏర్పరుస్తాయి, ఇది మొదట సమీపంలోని కణజాలంపై దాడి చేస్తుంది.

అధ్యయనం ఏమి చెబుతోంది.. బ్రిటిష్ జర్నల్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురించిన ఈ అధ్యయనం ప్రకారం, పురుషులు తమ ఫిట్‌నెస్ స్థాయిని మెరుగుపరచుకోవడానికి ప్రయత్నిస్తే.. ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే ముప్పు తగ్గుతుంది. ప్రతి ఏడాది 3 శాతం కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్‌ను పెంచితే.. ప్రోస్టేట్ క్యాన్సర్ ముప్పు 35 శాతం తగ్గుతుందని ఈ అధ్యయనం పేర్కొంది. అధ్యయనం కోసం, పరిశోధకులు శారీరక శ్రమ, జీవనశైలి, ఆరోగ్యం, శరీర ద్రవ్యరాశి, ఎత్తు.. కనీసం రెండు కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్ పరీక్షల ఫలితాలను పరిశీలించారు. మొత్తం 181,673 మందిలో.. 57, 652 మంది మగవారిలో సైక్లింగ్ చేస్తుండగా పరిశీలించారు. ఇది తీవ్రమైన వ్యాయామం చేసేటప్పుడు వారు ఎంత ఆక్సిజన్‌ను ఉపయోగించారో నిర్ణయించడంలో సహాయపడింది. వారు ఆక్సిజన్‌ను ఎక్కువగా ఉపయోగించినట్లయితే, వారు మెరుగైన ఫిట్‌నెస్ స్థాయిలను కలిగి ఉన్నారని అర్థం. ఈ ఫలితాలను ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చిన పురుషులతో పరిశీలించారు.

సగటున 7 సంవత్సరాల కాలంలో, 592 మంది పురుషులు (మొత్తం నమూనాలో 1 శాతం) ప్రోస్టేట్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారని, 46 (0.08 శాతం) వారు వ్యాధితో మరణించారని అధ్యయనం కనుగొంది. కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్ పెరిగిందా, స్థిరంగా ఉందా లేదా పడిపోయిందా అనే దాని ప్రకారం పాల్గొనేవారిని వర్గీకరించినప్పుడు, ఫిట్‌నెస్ క్షీణించిన వారి కంటే సంవత్సరానికి 3 శాతం లేదా అంతకంటే ఎక్కువ ఫిట్‌నెస్ మెరుగుపడిన వారికి ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశం 35 శాతం తక్కువగా ఉంటుందని అధ్యయనం గుర్తించింది. అయితే, ఇది కేవలం పరిశీలనాత్మక అధ్యయనం మాత్రమేనని, కారణ కారకాలను స్థాపించలేమని, ఒక వ్యక్తి కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్, క్యాన్సర్ ప్రమాదం రెండింటిలోనూ జన్యుపరమైన అంశాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని పరిశోధకులు తెలిపారు.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే.

# వెల్లుల్లిని ఇలా తింటే కొలెస్ట్రాల్ తగ్గి చాలా సమస్యలు దూరం..











వెల్లుల్లి ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని కాల్చి తింటే మరీ మంచిది. గ్యాస్ట్రిక్ సమస్యల్ని దూరం చేయడంలో కూడా ఇది హెల్ప్ చేస్తుంది.

పెళ్లి ఎప్పుడవుతుంది? ప్రేమ వివాహమా లేదా పెద్దలు కుదిర్చినదా?? దాంపత్య జీవితం ఎలా ఉంటుంది?? జ్యోతిష్కుడుని అడిగి తెలుసుకోండి.

ఎన్నో అద్భుత ఔషధ గుణాలున్న వెల్లుల్లి తినడం అంటే అందరికీ ఇష్టం ఉండదు. ఘాటుగా ఉండే ఈ వెల్లుల్లి ఎన్నో బెనిఫిట్స్‌ని అందిస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల సీజనల్ సమస్యలు కూడా దూరమవుతాయి. మరీ ముఖ్యంగా దీనిని కాల్చి తింటే మరీ మంచిది. పూర్తి వివరాలు తెలుసుకోండి.

ఎలా కాల్చాలి.. వెల్లుల్లిని కాల్చడానికి ఓవెన్, గ్యాస్ వాడొచ్చు. వెల్లుల్లి పై భాగాన్ని కొద్దిగా కట్ చేయండి. దీనిపై ఆలివ్ ఆయిల్ వేసి ఉప్పు, నల్లమిరియాల పొడి జల్లి తక్కువ మంటపై కాల్చి తినండి. ఇలా రెండు నుంచి 3 రెబ్బలు తినడం మంచిది. దీని వల్ల కలిగే లాభాలు ఏంటంటే..

గుండె ఆరోగ్యం.. హైబీపి కారణంగా ఎక్కువగా గుండె సమస్యలు, స్ట్రోక్స్ వంటివి వస్తాయి. అలా కాకుండా ఉండాలంటే ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం గుండె ఆరోగ్యంగా ఉండేందుకు హైబీపిని కంట్రోల్ చేయాలి. వెల్లుల్లిలోని ప్రత్యేక గుణాలు హైబీపిని కంట్రోల్ చేసి గుండెని ఆరోగ్యంగా ఉంచుతాయి.

చెడు కొలెస్ట్రాల్ దూరం.. వెల్లుల్లి జీర్ణమయ్యాక దాని భాగంలో రక్తంలో కరిగిపోతాయి. వీటికి చెడు కొలెస్ట్రాల్‌ని కరిగించే శక్తి ఉంటుంది. దీనిని తీసుకోవడం కొలెస్ట్రాల్ వచ్చే సమస్యలు కూడా దూరమవుతాయి.

జలుబు, దగ్గు దూరం.. వెల్లుల్లిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఎక్కువగా ఉంటాయి. దీని వల్ల ఇమ్యూనిటీ బలంగా మారుతుంది. కొన్ని ఆరోగ్య సమస్యలకి కారణమయ్యే బ్యాక్టీరియా, వైరస్‌తో పోరాడతాయి. దీంతో దగ్గు, జలుబు వంటి సమస్యలు దూరమవుతాయి.

జీవన నాణ్యత పెరగడం.. కొన్ని చైనీస్ అధ్యయనాల ప్రకారం వెల్లుల్లి తినేవారు, తినని వారి కంటే ఎక్కువ కాలం జీవిస్తారని తేలింది. దీంతో పాటు వృద్ధాప్య లక్షణాలు కూడా దూరమవుతుంది.

డీటాక్స్.. శరీరాన్ని డీటాక్స్ చేయడంలో ఈ వెల్లుల్లి బాగా పనిచేస్తుంది. రెగ్యులర్‌గా తినడం వల్ల అల్జీమర్స్, డిమోన్షియా వంటి సమస్యలు దూరమవుతాయి. అథ్లెట్ల పనితీరు కూడా మెరుగ్గా మారుతుంది. ఎముకలు బలంగా మారతాయి.

# అల్లం టీ రోజూ తాగితే.. ఈ ప్రయోజనాలు మీ సొంతం..!





మన వంటింట్లో ఉన్న గొప్ప ఔషధాలల్లో అల్లం కూడా ఒకటి. దీన్ని మనం వంటల్లో ఎక్కువగా వినిగిస్తూ ఉంటారు. అల్లాన్ని వంటల్లోనే కాదు.. సంప్రదాయ ఔషధాల తయారీలోనూ వాడుతుంటారు. అల్లంలోని పోషకాలు, ఔషధ గుణాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు అంటున్నారు. అల్లంలో ఉండే జింజెరోల్, షోగోల్, జింజెరోన్ వంటి బయోయాక్టివ్ సమ్మేళనాలు.. శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్‌గా పనిచేస్తాయి. అల్లంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు మెండుగా ఉంటాయి. అల్లంలో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, విటమిన్ బీ3, బీ6, సీ, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్, ఫొలేట్, నియాసిన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అల్లం టీ తరచు తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు అంటున్నారు. అవంటో ఈ స్టోరీలో చూద్దాం. యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి..

అల్లం టీలో ఉండే జింజెరాల్‌కు శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. తరచు అల్లం టీ తీసుకుంటే.. శరీరంలో ఇన్ఫ్లమేషన్, మంట, వాపును తగ్గిస్తుంది. అల్లం అర్థరైటిస్, కండరాల నొప్పి వంటి సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడుతుంది. ఇది గుండె సమస్యలు, క్యాన్సర్, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాల ముప్పును తగ్గిస్తుంది. జీర్ణక్రియకు తోడ్పడుతుంది.. అల్లం టీ తరచు తీసుకుంటే.. జీర్ణక్రియ మెరుగ్గా పనిచేస్తుంది. అల్లం టీ జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని పెంచుతుంది, జీర్ణవ్యవస్థ ద్వారా ఆహారం కదలికను వేగవంతం చేస్తుంది. అల్లంలోని సమ్మేళనాలు జీర్ణక్రియను ప్రేరేపించి.. అజీర్ణం, ఉబ్బరం, వికారం వంటి జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడతాయి.

ఇమ్యూనిటీ బూస్ట్ చేస్తుంది.. అల్లం టీ యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. దీనిలోని శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు.. శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. తద్వారా రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి, ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. అల్లం టీ తరచు తాగితే.. జలుబు, దగ్గు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల ముప్పు తగ్గుతుంది. అల్లం నెలసరి సమయంలోని లక్షణాలను తగ్గించడానికి తోడ్పడుతుంది. అల్లంలోని యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు.. కడుపు నొప్పి, తిమ్మిరి వంటి సమస్యలను తగ్గించడానికి తోడ్పడతాయి. మీరు నెలసరి సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటుంటే.. అల్లం టీ తాగితే, ఉపశమనం లభిస్తుంది. అల్లం టీ మోషన్ సిక్‌నెస్, గర్భధారణ సమయంలో మార్నింగ్ సిక్‌నెస్, కీమోథెరపీ-ప్రేరిత వికారం వంటి వాటిని తగ్గించడానికి తోడ్పడుతుంది. అల్లంలోని సమ్మేళనాలు.. కడుపుని శాంతపరచి.. చంచలమైన భావాలను తగ్గిస్తుంది. బరువు కంట్రోల్‌లో ఉంటుంది.. అల్లం టీ తరచు తీసుకుంటే.. బరువు కంట్రోల్‌లో ఉంటుందని నిపుణులు అంటున్నారు. అల్లంలోని సమ్మేళనాలు జీవక్రియను మెరుగుపరుస్తా యి, ఆకలిని కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి, ఆకలి భావాలను తగ్గిస్తాయి. బరువు తగ్గాలనుకునేవారు, వెయిట్ కంట్రోల్‌లో ఉంచుకోవాలనుకునేవారు అల్లం టీ కచ్చితంగా తాగాలని సూచిస్తున్నారు.



# ఓలా ఎలక్ట్రిక్ కంపెనీకి షాక్..
# సెబీ స్ట్రాంగ్ వార్నింగ్..!

నిబంధనలు ఉల్లంఘించినట్లు పేర్కొంటూ ప్రముఖ ఎలక్ట్రిక్ స్కూటర్ల తయారీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ సంస్థకి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ వార్నింగ్ లెటర్ పంపించింది. ఈ క్రమంలో ఓలా కంపెనీ షేర్లు భారీగా పడిపోతున్నాయి. ఉదయం మార్కెట్లు ఆరంభమైన కొద్ది సమయానికి 5 శాతానికిపైగా నష్టపోయింది. ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్‌కు ఊహించని షాక్ తగిలింది. నిబంధనలు ఉల్లంఘించినట్లు పేర్కొంటూ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా వార్నింగ్ లెటర్ పంపించింది. నిబంధనలు ఉల్లంఘించినట్లు హెచ్చరిక లేఖ వచ్చిన ట్లు వార్తలు బయటకు రావడంతో ఓలా కంపెనీ షేర్లు భారీగా పడిపోతున్నాయి. ఒక దశలో 5 శాతం మేర క్షీణించాయి. మధ్యాహ్నానికి కాస్త కోలుకుని రూ. 77 వద్ద ట్రేడింగ్ అవుతున్నాయి. వార్నింగ్ లెటర్ వివరాలు తెలుసుకుందాం.

సాధారణంగా ఏ కంపెనీ అయిన అన్ని ప్రణాళికల వివరాలను ముందుగానే ఎక్స్ఛేంజీలకు తెలియజేయాల్సి ఉంటుంది. కానీ ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ సీఈఓ భవీశ్ అగర్వాల్ తన రిటైల్ స్టోర్ల సామర్థ్యాన్ని 4 రెట్లు పెంచుతున్నట్లు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ముందుగానే వెల్లడించారు. తమ కస్టమర్లకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రస్తుతం 800 ఉన్న స్టోర్ల సంఖ్యను 4000కు పెంచుతున్నట్లు తెలిపారు. ఒకేసారి 3200 స్టోర్లను తెరుస్తున్నట్లు 2024, డిసెంబర్ 2, ఉదయం 9.58 గంటల ప్రాంతంలో ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆ తర్వాత స్టాక్ ఎక్స్ఛేంజీలకు మధ్యాహ్నం 1.36 గంటల నుంచి 1.41 గంటల సమయంలో అందించినట్లు సెబీ తెలిపింది.

మార్కెట్ రెగ్యులేటర్ నియమాల ప్రకారం స్టాక్ మార్కెట్‌లో లిస్టయిన సంస్థలకు సంబంధించిన అన్ని కార్యక్రమాలు, ప్రణాళికలు ఇతర సమాచారాన్ని ఏ సందర్భాల్లోనైనా బహిర్గతం చేసే ముందే స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలపాల్సి ఉంటుంది. కానీ ఓలా మాత్రం స్టోర్ల ఓపెనింగ్ సమాచారాన్ని మొదట బహిర్గతం చేసి ఆ తర్వాత ఎక్స్ఛేంజీలకు తెలిపిందని సెబీ వార్నింగ్ లెటర్‌లో పేర్కొంది. రెగ్యులేటర్ నిబంధనలు పాటించడంలో ఓలా విఫలమైందని పేర్కొంది. నిబంధనలు ఉల్లంఘనల్ని తీవ్రంగా పరిగణనించి హెచ్చరిక లేఖ జారీ చేసినట్లు తెలిపింది. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూసుకోవాలని హెచ్చరించింది. సెబీ లేఖపై స్పందించిన ఓలా.. హెచ్చరికల కారణంగా ఆర్థికపరమైన చిక్కులేమీ ఉండవని తెలిపింది. ఈ వివరణతో షేర్లు కోలుకున్నాయని చెప్పవచ్చు.

ఓలా షేరు ధర..

మధ్యాహ్నం 2 గంటల సమయంలో 1.34 శాతం నష్టంతో రూ.78.10 వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఒక దశలో ఇంట్రాడే కనిష్ఠ స్థాయి రూ. 75.16 స్థాయికి పడిపోయింది. ఆ తర్వాత ఓలా ప్రకటనతో కాస్త కోలుకుంది. ఓలా ఆల్ టైమ్ హై స్థాయి రూ. 157 వద్ద ఉండగా.. ఆల్ టైం కనిష్ఠ స్థాయి రూ. 66.66 వద్ద ఉంది.

# 10 రోజుల్లో 46 శాతం పెరిగిన స్టాక్.. 5 ఏళ్లలో లక్షకు రూ.17 లక్షలు!




రక్షణ రంగానికి చెందిన హైదరాబాద్ కంపెనీ స్టాక్ అదరగొట్టింది. కేవలం 10 సెషన్లలోనే ఏకంగా 46 శాతం లాభాలు అందించింది. అదే అపోలో మైక్రో సిస్టమ్స్. ఈ కంపెనీ స్టాక్ గత 5 సంతవ్సరాల్లో 1631 శాతానికిపైగా లాభాలతో లక్షను రూ.17 లక్షలకుపైగా చేసింది. ఈ స్టాక్ వివరాలు ఇప్పుడే తెలుసుకుందాం.

స్మాల్ క్యాప్ కేటగిరీకి చెందిన రక్షణ రంగంలో సేవలందించే ప్రముఖ కంపెనీ అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్ స్టాక్ అదరగొట్టింది. రూ.4 వేల కోట్ల మార్కెట్ క్యాప్ కలిగిన ఈ హైదరాబాద్ కంపెనీ స్టాక్ తమ ఇన్వెస్టర్లపై కాసులు కురిపిస్తోంది. ఇటీవలి సెషన్స్‌లో గమనిస్తే దూసుకెళ్తోంది. స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో గత 10 సెషన్లను గమనిస్తే ఈ స్టాక్ ఏకంగా 46 శాతం మేర లాభాలు ఇచ్చింది. షేరు ధర రూ.93 నుంచి రూ.135 పైకి చేరింది. అంతే కాదు గత ఐదేళ్లలో చూసుకుంటే తమ ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రిటర్న్స్ అందించింది.

హైదరాబాద్ కేంద్రంగా రక్షణ రంగానికి సంబంధించిన పలు ఉత్పత్తులను తయారు చేస్తోంది అపోలో మైక్రో సిస్టమ్స్. ఇటీవలే డిఫెన్స్ రీసర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ నుంచి రూ.6.14 కోట్లు విలువైన ఆర్డర్ దక్కించుకున్నట్లు ప్రకటించింది. అలాగే కొద్ది రోజుల క్రితమే ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రెండో త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. అందులో కొత్త ఆర్డర్ రూ.130.96 కోట్లు విలువైనవి పొందినట్లు తెలిపింది. ఈ గణాంకాలు పరిశీలిస్తే కంపెనీ ఆర్డర్ బుక్ మంచి స్థానంలో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ స్టాక్ కొనుగోలు చేసేందుకు మదుపరులు మొగ్గు చూపుతున్నారు. దీంతో లాభాల్లో దూసుకెళ్తోంది.

అపోలో మైక్రో సిస్టమ్స్ హైదరాబాద్ కేంద్రంగా ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రో మెకానికల్, ఇంజినీరింగ్ డిజైన్, తయారీ, సరఫరా వంటి సేవలు అందిస్తోంది. డిఫెన్స్, స్పేస్, హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ సెక్టార్లలో వివిధ ఉత్పత్తుల డిజైన్, తయారీ, హై పర్ఫామెన్స్ మిషన్, టై క్రిటికల్ సొల్యూషన్స్ అందిస్తోంది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల, రక్షణ మంత్రిత్వ శాఖకు వివిధ ఉత్పత్తుల డిజైన్, డెవలప్మెంట్, సరఫరా చేస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో కంపెనీ రెవెన్యూ 84.38 శాతం పెరిగి రూ.161 కోట్లుగా నమోదు చేసింది. నెట్ ప్రాఫిట్ రూ.15.7 కోట్లుగా నమోదు చేసింది. అంతకు ముందు ఏడాది ఇది రూ.7 కోట్లుగానే ఉంది. స్టాక్ మార్కెట్‌లో చైనా కొత్త వైరస్ హెచ్ఎంపీవీ భయాలు నెలకొన్న వేళ సూచీలు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. దీంతో అపోల్ మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్‌లోనూ లాభాల స్వీకరణ కొనసాగుతోంది. అమ్మకాల ఒత్తిడితో ఇవాళ్టి ట్రేడింగ్ సెషన్‌లో ఈ వార్త రాసే సమయానికి 2.48 శాతం నష్టంతో రూ.132.28 వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ఠ ధర రూ.147.55గా ఉండగా కనిష్ఠ ధర రూ.87.99 వద్ద ఉంది. ఈ స్టాక్ గత 5 సంవత్సరాల్లో 1631 శాతం పెరిగింది. అంటే లక్ష రూపాయలు పెట్టిన వారికి రూ.17.31 లక్షల పైన వస్తాయి.

# రిబేట్ ఫామ్స్ అప్డేట్ చేసిన ఐటీ శాఖ..




ఆదాయపు పన్ను శాఖ కీలక ప్రకటన చేసింది. సెక్షన్ 87ఏ ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ ఐటీఆర్ ఫామ్స్ అప్డేట్ చేసినట్లు తెలిపింది. దీని ద్వారా రూ.25 వేల వరకు ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునే అవకాశం లభించినట్లయింది. ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 87ఏ కింద ట్యాక్స్ రిబేట్ పొందేందుకు అర్హత ఉన్న ట్యాక్స్ పేయర్లకు శుభవార్త అందించింది ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం. ఎవరైతే జులై 5, 2024 తర్వాత ట్యాక్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు అవకాశం కోల్పోయారో వారికి మరో అవకాశం లభించింది. బాంబే హైకోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు సీబీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. సెక్షన్ 87ఏ కింద ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు జనవరి 15, 2025 వరకు అవకాశం ఇచ్చింది. ఇప్పుడు ఐటీఆర్ ఫామ్స్ 2, 3లో అప్డేట్ చేసిన ఎక్సెల్ యుటిలిటీలను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా ఆర్థిక సంవత్సరం 2023-24కు సంబంధించిన సెక్షన్ 87ఏ రిబేట్ కోసం క్లెయిమ్ చేసుకోవచ్చు. అలాగే యుటిలిటీలు సైతం త్వరలోనే అందుబాటులోకి వస్తాయని తెలిపింది. ఈ మేరకు సోమవారమే ఓ ప్రకటన జారీ చేసింది. కొత్త సదుపాయం ప్రకారం ఐటీఆర్ ఎక్సెస్ యుటిలిటీలో మాన్యువల్‌గా ట్యాక్స్ రిబేట్ కాలమ్ ఎడిట్ చేసుకోవచ్చు. ఆ తర్వాత ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసినట్లు వాలిడేట్ చేయాల్సి ఉంటుంది. ఒక వేళ మీరు ట్యాక్స్ రిబేట్ కాలమ్ ఖాళీగా వదిలేస్తే ఎలాంటి రిబేట్ రాదని గుర్తుంచుకోవాలి. అలాగే పూర్తి వివరాలు తెలుసుకుని అప్డేట్ చేయాలని పన్ను నిపుణులు సూచిస్తున్నారు. అర్హత కలిగిన ట్యాక్స్ పేయర్లందరూ సెక్షన్ 87ఏ కింద రిబేట్ క్లెయిమ్ చేసుకోవచ్చు. వారు బిలెటెడ్ ఐటీఆర్ లేదా రివైజ్డ్ ఐటీఆర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ ఇ-ఫైలింగ్ ఐటీఆర్ పోర్టల్ ద్వారా ఫైల్ చేసిన ఐటీఆర్‌ని ప్రాసెస్ చేసేందుకు ఆధారిత యుటిలిటీ అనేది బ్యాకెండ్‌లో సాయం చేస్తుందని పన్ను నిపుణులు చెబుతున్నారు. స్వల్ప కాలిక మూలధన లాభాలు వంటి ప్రత్యేక ఆదాయం ఉన్నట్లయితే సెక్షన్ 87ఏ పన్ను రాయితీని క్లెయిమ్ చేసేందుకు ఎక్సెస్ ఐటీఆర్ యుటిలిటీలో రిబేట్ కాలమ్‌ను మాన్యువల్‌గా సవరించడం మాత్రమే పరిష్కారంగా సూచిస్తున్నారు. ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం జనవరి 7వ తేదీన ఐటీఆర్ ఫామ్స్ ఐటీఆర్-2, ఐటీఆర్-3 అప్డేట్ చేసినట్లు తెలిపింది. అయితే హెచ్‌టీఎంఎల్ యుటిలిటీ అందుబాటులోకి రాకపోవడంతో సెక్షన్ 87ఏ కింద రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు ఇంకా అనుమతి ంచడం లేదని పలువురు ట్యాక్స్ పేయర్లు ఫిర్యాదులు చేస్తున్నారు. ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు జనవరి 15, 2025 వరకే అవకాశం ఉంది. ఇప్పటికే వారం గడిచి పోయిన క్రమంలో మళ్లీ ఆందోళన నెలకొంది. హెచ్‌టీఎంఎల్ యుటిలిటీ అందుబాటులోకి తీసుకురాకపోవడంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గడువు పెంచినా సరైన సదుపాయాలు అందుబాటులోకి తేలేదని పేర్కొంటున్నారు.

## 50 వేలు గ్యారెంటీ రిటర్న్స్!

ఎల్ఐసీ జీవన్ ఉత్సవ్ ప్లాన్ కొనుగోలు చేసేందుకు వయసు 90 రోజుల నుంచి గరిష్ఠంగా 65 ఏళ్లుగా ఉంది. కనీస బేసిక్ సమ్ అష్యూర్డ్ రూ.5 లక్షలుగా ఉంటుంది. అంటే మీరు చెల్లించే ప్రీమియం మెచ్యూరిటీ సమయానికి రూ.5 లక్షలు నిండాల్సి ఉంటుంది. జీవన్ ఉత్సవ్ పాలసీ ప్రీమియమ్ కాల వ్యవధి 5-16 ఏళ్ల మధ్య ఉంటుంది. తమకు అనువైన టర్మ్ ఎంచుకోవచ్చు. ఈ పాలసీ కొనుగోలు చేసిన తర్వాతా నిర్దేశిత సమయం నుంచి ప్రతి సంవత్సరం పెట్టుబడిలో 10 శాతం చొప్పున పాలసీ దారుడికి జీవితాంతం అందిస్తారు. పాలసీ దారుడు 100 ఏళ్లు జీవించి ఉంటే అప్పటి వరకూ డబ్బులు వస్తూనే ఉంటాయి.

ప్రీమియం టర్మ్ 5 ఏళ్లు ముగిసిన తర్వాత మరో 5 సంవత్సరాలు డిఫెర్డ్ పీరియడ్ ఉంటుంది. అంటే 5 ఏళ్లు వేచి ఉండాలి. ఆ తర్వాత ఏడాది అంటే 11వ సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం సమ్ అష్యూర్డ్ నుంచి 10 శాతం మీకు చెల్లిస్తారు. అంటే రూ.5 లక్షల పాలసీ తీసుకున్నారు కాబట్టి అందులో 10 శాతం అంటే రూ.50 వేలు వస్తాయి. పాలసీదారుడు జీవించి ఉన్నంత కాలం గ్యారెంటీ రిటర్న్స్ ఉంటాయి.

# ట్రూడో రాజీనామాతో కెనడాకు కొత్త ప్రధాని..



నాలుగు రోజుల క్రితమే కెనడా ప్రధాన మంత్రి పదవకి.. జస్టిన్ ట్రూడో పదవికి రాజీనామా చేశారు. ప్రధాని పదవితో పాటు లిబరల్ పార్టీ అధ్యక్ష పదవి నుంచి కూడా తప్పుకున్నాడు. దీంతో ఆ దేశానికి కొత్త ప్రధాన మంత్రి రాబోతున్నాడు. ముఖ్యంగా మార్చి 9వ తేదీన లిబరల్ పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకుంటామని ఆ పార్టీ ప్రకటించింది. దీంతో ఆ అధ్యక్ష పదవిలోకి వచ్చే వ్యక్తే.. ఆ దేశ నూతన ప్రధాని అవుతాడని అంతా అనుకుంటున్నారు.

జనవరి 6వ తేదీన కెనడా ప్రధాన మంత్రి తన పదవి నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించి అందరికీ షాక్ ఇచ్చారు. అలాగే లిబరల్ పార్టీ అధ్యక్ష పదవీ బాధ్యతల నుంచి కూడా వైదొలుగుతున్నట్లు వివరించారు. అయితే ఈ స్థానాల్లోకి మళ్లీ ఎవరు వస్తారనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. ఈక్రమంలోనే తాజాగా లిబరల్ పార్టీ కీలక ప్రకటన చేసింది. తమ పార్టీ అధ్యక్షుడిని మార్చి 9వ తేదీన ఎన్నుకుంటామని ప్రకటించింది. అయితే ఆ పార్టీ అధ్యక్ష పదవిలోకి రాబోయే వ్యక్తే ఆ దేశ ప్రధాని కూడా అవుతాడని అంతా భావిస్తున్నారు. ఆ పూర్తి వివరాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

2015లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన కెనడా ప్రధాన మంత్రి బాధ్యతలను చేజిక్కుంటున్నారు జస్టిన్ ట్రూడో. అయితే ఈమధ్య కాలంలో సొంత పార్టీ ఎంపీల నుంచి ఆయనపై

**ఓవైపు సొంత పార్టీ నేతలే పదవి నుంచి దిగిపోవాలని డిమాండ్ చేయడం, మరోవైపు ఇతత దేశాల నేతలు ఇబ్బంది పెట్టడంతో.. తీవ్ర ఒత్తిడికి లోనయ్యారు జస్టిన్ ట్రూడో. ఈక్రమంలోనే తాను అధ్యక్ష పదవి నుంచి వైదొలగాలని డిసైడ్ అయ్యారు. జనవరి 6వ తేదీ రోజు తాను కెనడా ప్రధాని పదవితో పాటు, లిబరల్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలనుకుంటున్న వివరించారు.**

తీవ్ర వ్యతిరేకత వచ్చింది. మరోవైపు అమెరికా నుంచి కూడా పెద్ద ఎత్తున ఒత్తిడి మొదలు అయింది. ఇటీవలే అమెరికా ఎన్నికల్లో విజయం సాధించిన ట్రంప్.. పదవీ బాధ్యతలు స్వీకరించకముందే కెనడాపై 25 శాతం సుంకాలు విధిస్తామని తెలిపారు. అలాగే వలసలు, అక్రమ రవాణా నిరోధించకపోతే కెనడాను తమ దేశ 51వ రాష్ట్రంలో చేర్చుకుంటామని ప్రకటించారు.

ఇలా ఓవైపు సొంత పార్టీ నేతలే పదవి నుంచి దిగిపోవాలని డిమాండ్ చేయడం, మరోవైపు ఇతత దేశాల నేతలు ఇబ్బంది పెట్టడంతో.. తీవ్ర ఒత్తిడికి లోనయ్యారు జస్టిన్ ట్రూడో. ఈక్రమంలోనే తాను అధ్యక్ష పదవి నుంచి వైదొలగాలని డిసైడ్ అయ్యారు. జనవరి 6వ తేదీ రోజు తాను కెనడా ప్రధాని పదవితో పాటు, లిబరల్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలనుకుంటున్న వివరించారు. అలాగే కొత్త నేతను ఎన్నుకున్న తర్వాతే ఇదంతా జరుగుతందని చెప్పుకొచ్చారు. కొత్త ప్రధాని ఎంపిక ప్రక్రియను కొనసాగించేందుకు మార్చి 24వ తేదీ వరకు పార్లమెంటును వాయిదా వేస్తున్నట్లు జస్టిన్ ట్రూడో స్పష్టం చేశారు. ఇక అప్పటి నుంచి కెనడా తదుపరి ప్రధాని ఎవరనే దానిపై పెద్ద ఎత్తున ఆసక్తి నెలకొంది. మార్చి 9వ తేదీన పార్టీ అధ్యక్షుడు ఎవరో తేలుస్తామని పార్టీ చెప్పగా.. ప్రధాని కూడా ఆయనే అవుతాడని అంతా డిసైడ్ అయిపోయారు. ముఖ్యంగా ఈ పదవిని చేజిక్కుంచుకునేందుకు అనేక మందే లైన్లో ఉన్నారు. కానీ ఎక్కువగా ఈ ఐదుగురిలోనే అధ్యక్ష పదవి వరించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. వారిలో భారత సంతతికి చెందిన ఎంపీలు అనితా ఆనంద్, జార్జ్ చాహల్, చంద్ర ఆర్యలతో పాటు క్రిస్టినీ ఫ్రీలాండ్, మార్క్ కార్నీ పేర్లు వినిపిస్తున్నాయి. చూడాలి మరి ఏం జరగనుంది అనేది.

# పిల్లల్ని కంటే 84 వేలిస్తాం..



పెళ్లైన ప్రతీ అమ్మాయి కోరుకునే మొదటి కోరిక తాను తల్లి కావాలని. ఎక్కడో కొందరు తప్పితే అందరూ అమ్మ అనే పిలుపు కోసం అందరూ వేచి చూస్తుంటారు. ఎన్ని ఆరోగ్య సమస్యలు వచ్చినా, ఎంత పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు అయినా తల్లేయ్యేందుకు ప్రయత్నిస్తూనే ఉంటారు. కానీ తల్లి అయితే తామే ఆర్థిక సాయం చేస్తామంటూ రష్యా సర్కారు ముందుకు వచ్చింది. మొత్తంగా 84 వేల రూపాయల నగదు బహుమతిని ఇస్తామని ప్రకటించింది. ఆ పూర్తి వివరాలు మీ కోసం. పెళ్లి చేసుకున్న ప్రతీ అమ్మాయి తాను తల్లి కావాలని ఎన్నెన్నో కళలు కంటుంది. ఏవైనా సమస్యలు ఉన్నా ఆస్పత్రుల చుట్టూ తిరిగుతూ.. లక్షల్లో డబ్బు ఖర్చు చేసి మరీ అమ్మా అనే పిలుపుకు దగ్గరవుతుంది. ఆరోగ్య సమస్యలు, ఎన్ని ఆర్థిక సమస్యలు వచ్చినా తల్లిదండ్రులు లెక్కచేయరు. ఇదంతా మనకు తెలిసిందే. కానీ రష్యాలో మాత్రం తల్లి కావాలంటే ఆర్థిక సమస్యల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే తల్లయ్యే ప్రతీ అమ్మాయికి ఆ సర్కారు 84 వేల రూపాయల ఆర్థిక సాయం చేస్తానని ప్రకటించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

**పాతికేళ్లంటే చాలు 10 వేల రూబిళ్లు..**

25 ఏళ్లకంటే తక్కువ ఉన్న విద్యార్థులు ఎవరైనా సరే తల్లి అయితే రష్యా సర్కారు నగదు బహుమతి ఇస్తామని ప్రకటించింది. ముఖ్యంగా 10, 000 రూబిళ్లు అంటే ఇండియా కరెన్సీలో అక్షరాలా 84 వేల రూపాయలు అందజేస్తామని వివరించింది. రష్యాలోని కరేలియా ప్రాంత వాసుల అయి ఉండి.. స్థానిక విశ్వవిద్యాలయం లేదా కళాశాలల్లో విద్యనభ్యసించే ప్రతీ అమ్మాయికి ఈ ఆఫర్ వర్తిస్తుందని వెల్లడించింది. అయితే పిల్లల్ని కనేందుకు రష్యా సర్కారు ప్రోత్సహకాలను అందించేందుకు పెద్ద కారణమే ఉందిలెండి.

**వృద్ధుల సంఖ్య పెరుగుతూ యువత సంఖ్య తగ్గుతూ..**

రష్యాలో రోజురోజుకూ జనాభా తగ్గుతూ వస్తోంది. ముఖ్యంగా వృద్ధుల సంఖ్య విపరీతంగా పెరుగుతూ యువత సంఖ్య బాగా తగ్గుతూ వస్తోంది. చైనా, జపాన్ వంటి దేశాల్లో కూడా ఇలాంటి పరిస్థితులు ఏర్పడినప్పుడు ఆ దేశాలు సైతం ప్రోత్సహకాలు అందించాయి. అదే బాటలో నడవాలని రష్యా కూడా నిర్ణయించుకుంది. ఈక్రమంలోనే పలు ప్రోత్సహకాలు అందించేందుకు సిద్ధం అయింది. గతంలో మొదటి సారి తల్లి అయిన మహిళకు 6,34,400 రూబిళ్లు ఇచ్చేవాళ్లు. కానీ 2024లో దీన్ని 6, 77, 000లకు పెంచారు. అలాగే రెండోసారి తల్లయ్యే మహిళలకు 8,33,000 రూబిళ్లు ఇస్తుండగా.. గతేడాది నుంచి దీన్ని 8,94,000లకు పెంచారు.

**25 ఏళ్ల కనిష్టానికి చేరుకున్న రష్యా జనాభా రేటు**

2024 మొదట్లో రష్యాలో కేవలం 5,99,600 జననాలు మాత్రమే నమోదు అయ్యాయి. 2023తో పోలిస్తే 16 వేల జననాలు తగ్గాయి. గత పాతిక సంవత్సరాలలో ఇంత తగ్గుదల ఎప్పుడూ కనిపించలేదు. ఇది చూస్తుంటేనే రష్యాలో జనాభా పరిస్థితి ఎలా ఉందో మనం అర్థం చేసుకోవచ్చు. అందుకే ఈ ప్రోత్సహకాలు అందిస్తూ.. జనాభా వృద్ధి కోసం రష్యా చర్యలు చేపట్టింది.

# పోలీసుగా మారిన యూపీ గ్యాంగ్‌స్టర్..

గ్యాంగ్‌స్టర్ నుంచి నేరుగా హోంగార్డుగా ఉద్యోగాన్ని సంపాదించాడు. జెహానాగంజ్‌కు చెందిన మున్నా యాదవ్‌ను 1984వ సంవత్సరంలో హత్య చేశాడు. ఈ ఒక్క హత్య మాత్రమే కాకుండా అనేక దొంగతనాలు, దోపిడీలకు కూడా పాల్పడ్డాడు. 1984 నుంచి 1987 వరకు అంటే మూడేళ్ల పాటు అనేక కేసుల్లో ఇరుక్కున్నాడు. ఈక్రమంలోనే 1988వ సంవత్సరంలో యూపీ పోలీసులు నక్కుపై గ్యాంగ్‌స్టర్ చట్టం కింద కేసు నమోదు చేశారు. మోస్ట్ వాంటెడ్‌గా కూడా ప్రకటించారు. ఇక అప్పటి నుంచి నక్కు ఎవరికీ కనిపించలేదు. అండర్ గ్రౌండ్‌కు వెళ్లిపోయాడని అంతా భావించారు. చాలా రోజుల పాటు పోలీసుల గాలింపు చర్యలు చేపట్టినా అతడు దొరక్కపోవడంతో.. కేసును పక్కన పెట్టేశారు. కానీ నక్కు మాత్రం తాను చేసిన నేరాల నుంచి తప్పించుకోవడానికి ఓ అద్భుతమైన ప్లాన్ వేశాడు. తన పేరుతో పాటు ప్రాంతాన్ని కూడా మార్చుకున్నాడు. నక్కు పేరును తొలగించుకుని నందలాల్ యాదవ్‌గా మార్చుకున్నాడు. అలాగే అందులో తన తండ్రి పేరును కూడా మార్చాడు. లోకై యాదవ్ కొడుకుగా పెట్టుకున్నాడు. 4వ తరగతి వరకు మాత్రమే చదువుకున్న అతడు 8వ తరగతి వరకు చదువుకున్నట్లుగా నకిలీ ధ్రువీకరణ పత్రాలను సృష్టించుకున్నాడు.

ఈ ఆధారాల సాయంతోనే 1989లో హోంగార్డుగా ఉద్యోగం సంపాదించాడు. 1922లో స్థానిక పోలీసులు నందలాల్ యాదవ్ క్యారెక్టర్ సర్టిఫికేట్‌పై సంతకాలు చేయడం గమనార్హం. ఇక అప్పటి నుంచి 2024 వరకు పోలీస్ స్టేషన్‌లోనే హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు నక్కు. దాదాపు 35 సంవత్సరాలుగా పక్కనే ఉన్న ఈ గ్యాంగ్‌స్టర్‌పై.. పోలీసులకు ఏమాత్రం అనుమానం రాకుండా జాగ్రత్త పడ్డాడు.

# స్క్విడ్‌గేమ్ సూట్‌లో పార్లమెంటుకు...




సాధారణంగా పార్లమెంటు సమావేశాలకు ఉభయసభల ఎంపీలు వెళ్లడం మనం చూస్తూనే ఉంటాం. అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా సహా అనేక మంది ఎంపీలు.. స్క్విడ్ గేమ్‌లో కంటెస్టెంట్ల లాగా ఆకుపచ్చ రంగు దుస్తులు ధరించి.. పార్లమెంటులోకి వెళ్లారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఇంతకీ ఏం జరిగిందంటే?

స్క్విడ్ గేమ్. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఫేమస్ అయిన వెబ్‌సిరీస్‌లలో ఇదీ ఒకటి. అందులో నిర్వహించే గేమ్‌లో ఓడిపోయిన వారిని చంపేస్తూ ఉంటారు. ఈ స్క్విడ్ గేమ్‌లో గెలిచిన వారికి భారీగా డబ్బు లభిస్తూ ఉంటుంది. ఈ క్రమంలోనే తాజాగా ఇటీవల విడుదలైన స్క్విడ్ గేమ్ 2 బాగా పాపులర్ అవుతోంది. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఓ వీడియో అందర్నీ ఆశ్చర్యంలో ముంచెత్తుతోంది. స్క్విడ్ గేమ్ సిరీస్‌లో నటించే నటీనటులు వేసుకునే గ్రీన్ కలర్ డ్రెస్‌ను లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు వేసుకుని.. పార్లమెంటుకు రావడం కనిపిస్తోంది. పార్లమెంటులో ప్రసంగిస్తుండటం కూడా ఆ వీడియోలో చూడొచ్చు. ఇక లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మాత్రం అందరిలా కాకుండా బ్లాక్ కలర్ డ్రెస్‌లో కనిపించారు.

అయితే ఇదంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ - ఏఐ మాయ. ఏఐ ఉపయోగించి భారత రాజకీయ నాయకులకు సంబంధించి రూపొందించిన ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. దీంతో నెటిజన్ల నుంచి కామెంట్ల వర్షం కురుస్తోంది. ఇందులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ, రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఉన్న మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ, తృణముల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మహువా మొయిత్రా సహా అనేక మంది లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు ఆ వీడియోలో కనిపించారు.

ఇక గ్రీన్ సూట్‌లో వారంతా పార్లమెంట్‌కు వచ్చి.. సమావేశాల్లో పాల్గొన్నట్టుగా ఉన్న ఆ వీడియో నెటిజన్లు బాగా నచ్చుతోంది. దీంతో ఆ వీడియోకు లైక్‌లు, షేర్లు, కామెంట్ల వర్షం కురుస్తోంది. ఆ వీడియో చూడటానికి బాగుందంటూ నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాయకులు సభలో ప్రసంగిస్తున్నట్లు కూడా అందులో ఉంది. స్క్విడ్ గేమ్ ఫస్ట్ సీజన్ ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఇటీవలే స్క్విడ్ గేమ్ సీజన్ 2 నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదలై ప్రేక్షకుల ఆదరణ పొందుతోంది. స్క్విడ్ గేమ్ సీజన్ 2 విడుదలైన తొలి వారం రోజుల్లోనే అత్యధికంగా 68 మిలియన్‌ల వ్యూస్‌ను సొంతం చేసుకుంది. 92 దేశాల్లో నెట్‌ఫ్లిక్స్ ర్యాకింగ్స్‌లో అగ్ర స్థానంలో కొనసాగుతోంది. ఈ క్రమంలోనే స్క్విడ్ గేమ్ 3 ఉంటుందని సీజన్ 2 చివర్లో రివీల్ చేశారు.




Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,